# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 30-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 217 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీ ప్రారంభం: ప్రశాంత్ కిషోర్

పాట్నా: సెప్టెంబరు 29(నిజం చెపుతాం

రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్‌లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు.

## గోదావరి నదిలో మునిగి ఒకరు మృతి..

ధర్మపురి, సెప్టెంబరు 29(నిజం చెపుతాం గోదావరి నదిలో ముగ్గురు మునిగిపోయిన సంఘటన జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గోదావరి నది వంతెన వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ముగ్గురు యువకులు నదిలో స్నానానికి దిగి నీటిలో మునిగిపో యారు.నదిలో ఒక మృతదేహం లభ్యమైంది. మరో యువకుడిని జాలర్లు, పరిసర వాసులు కాపాడారు. యువకుడు అపస్మారక స్థితిలో ఉండగా, జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. దుర్గా దీక్షలో ఉన్నవారు స్నానానికి వచ్చినట్టు సమాచారం.

# మెట్రో రైల్ రెండో దశ

# డీపీఆర్‌లకు తుదిమెరుగులు



హైదరాబాద్ ,సెప్టెంబర్29(నిజం చెపుతాం

మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ల (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్) తయారీ పురోగతిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ సీనియర్ అధికారులతో సమీక్షించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రెండవ దశ కారిడార్‌ల అలైన్‌మెంట్, ముఖ్యమైన ఫీచర్లు, స్టేషన్ లు మొదలైనవాటిపై సవివరమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు.అన్ని కారిడార్‌లకు సంబంధించిన డీపీఆర్‌లకు తుది మెరుగులు దిద్దుతున్నామని, ట్రాఫిక్ అంచనాల విషయంలో హెచ్ఎండీఏ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాకి సిద్ధం చేస్తున్న కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) ట్రాఫిక్ అధ్యయన నివేదిక కోసం హెచ్‌ఏఎంఎల్ ఎదురుచూస్తోందని ఎండీ ముఖ్యమంత్రికి తెలియజేశారు.

మెట్రో మార్గాలలో ట్రాఫిక్ అంచనాలను సీఎంపీతో క్రాస్-చెక్ చేయాల్సి ఉంటుంది. రెండవ దశ మెట్రో కారిడార్‌ల కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం డీపీఆర్‌లను సమర్పించడానికి ఇది తప్పనిసరి. గతంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం, ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ ఇప్పుడు ఆరామ్‌ఘర్, 44వ నెంబర్ జాతీయ రహదారి(బెంగళూరు హైవే)లోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వివిధ ప్రత్యామ్నాయాల గురించి లోతైన చర్చల తర్వాత, ముఖ్యమంత్రి మెట్రో రెండో దశ కారిడార్‌ల విస్తృత కాంటూర్ లను ఆమోదించారు,

అవి క్రింది విధంగా ఉన్నాయి:

కారిడార్ ..నాగోల్ -(ఎయిర్ పోర్ట్ కారిడార్) 36.6 కి.మీ

కారిడార్ V : రాయదుర్గ్ -కోకాపేట్ నియోపోలిస్ 11.6 కి.మీకారిడార్ : ఎంజీబీఎస్ చంద్రాయన్ గుట్ట (ఓల్డ్ సిటీ కారిడార్) 7.5 కి.మీకారిడార్, మియాపూర్ పటాన్ చెరు 13.4 కి.మీకారిడార్ ఎల్ బి నగర్ హయత్ నగర్ 7.1 కి.మీ

కారిడార్ ..ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) 40 కి.మీ

మొత్తం 116.2 కి.మీ.

కారిడార్ (ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్) నాగోల్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6 కి.మీ పొడవును కవర్ చేస్తుంది.ఎల్ బి నగర్, కర్మన్‌ఘాట్, ఒవైసీ హాస్పిటల్, డిఆర్ డిఓ, చంద్రాయన్ గుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరంఘర్, న్యూ హైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా %చీఎ% మీదుగా ఈ మార్గం ఉంటుంది.ఈ ఎయిర్‌పోర్ట్ లైన్ వరుసగా నాగోల్, ఎల్‌బి నగర్, చంద్రాయన్ గుట్ట వద్ద ఉన్న అన్ని మెట్రో లైన్‌లకు అనుసంధానించబడుతుంది.మొత్తం 36.6 కి.మీ పొడవులో, 35 కి.మీ ఎలివేట్ చేయబడుతుంది, అలాగే 1.6 కి.మీ మార్గం భూగర్భంలో వెళ్తుంది.ఈ మార్గంలో భూగర్భ స్టేషన్ అయిన ఎయిర్ పోర్ట్ స్టేషన్ తో సహా మొత్తం 24 మెట్రో స్టేషన్లు ఉంటాయి

కారిడార్ %ఎ% రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి కోకాపేట్ నియోపోలిస్ వరకు బయోడైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్, నానక్ రామ్ గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్ నియోపోలిస్ మీదుగా బ్లూ లైన్ పొడిగింపుగా నిర్మించబడుతుంది.ఇది మొత్తం ఎలివేటెడ్ కారిడార్. ఇందులో దాదాపు 8 స్టేషన్లు ఉంటాయి.

కారిడార్ (ఓల్డ్ సిటీ మెట్రో) ఎంజీబీఎస్ నుండి చంద్రాయన్ గుట్ట వరకు గ్రీన్ లైన్ పొడిగింపుగా నిర్మించబడుతుంది.

ఎంజీబీఎస్ నుండి ఈ 7.5 కి.మీ లైన్, ఓల్డ్ సిటీలోని మండి రోడ్ మీదుగా దారుల్‌షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా ప్రయాణిస్తుంది. కారిడార్ సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ నుండి 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ఈ పేర్లనే వాటి చారిత్రక ప్రాముఖ్యత కారణంగా స్టేషన్ పేర్లుగా ఉంచడం జరుగుతుంది.

ప్రస్తుతం దారుల్‌షిఫా జంక్షన్ నుండి శాలిబండ జంక్షన్ మధ్య 60 అడుగుల రోడ్డుబీ శాలిబండ జంక్షన్ నుండి చంద్రాయన్ గుట్ట వరకు 80 అడుగుల రోడ్డు ఏకరీతిగా 100 అడుగులకు విస్తరించడం జరుగుతుంది. స్టేషన్ ఉండే ప్రాంతాలలో మాత్రం రోడ్డును 120 అడుగులకు విస్తరించడం జరుగుతుంది.రోడ్డు విస్తరణ, మెట్రో అలైన్‌మెంట్‌లో దాదాపు 1100 ఆస్తులు ప్రభావితమవుతున్నాయి. ప్రభావితమైన 400 ఆస్తులకు ఇప్పటికే నోటిఫికేషన్‌లు జారీ చేసాము. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. ఈ మార్గంలో దాదాపు 103 మతపరమైన, వారసత్వ, ఇతర సున్నితమైన నిర్మాణాలు ఉన్నాయి. వాటన్నింటికీ తగిన ఇంజినీరింగ్ పరిష్కారాలు, మెట్రో పిల్లర్ స్థానాల సర్దుబాటు ద్వారా అవి భంగం కాకుండా చూస్తున్నాము.ఇది దాదాపు 6 స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ మెట్రో కారిడార్. కారిడార్ %ఎ××% ముంబై హైవేపై రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మించబడుతోంది. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి ప్రారంభించి, పటాన్‌చెరు వరకు ఉన్న ఈ 13.4 కి.మీ లైన్ ఆల్విన్ %శ% రోడ్, మదీనాగూడ, చందానగర్, బిహెచ్ఈఎల్, ఇక్రిసాట్ మీదుగా వెళ్తుంది. ఇది దాదాపు 10 స్టేషన్లతో ఉండే పూర్తి ఎలివేటెడ్ కారిడార్.కారిడార్ %ఎ×××% విజయవాడ హైవేపై ఎల్ బి నగర్ వైపు నుండి రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మించడం జరుగుతుంది. ఎల్ బి నగర్ నుండి హయత్ నగర్ వరకు ఈ 7.1 కిమీ కారిడార్ చింతలకుంట, వనస్థలిపురం, ఆటోనగర్, ఆర్టీసీ కాలనీ మీదుగా వెళుతుంది. ఈ పూర్తి ఎలివేటెడ్ కారిడార్‌లో దాదాపు 6 స్టేషన్లు ఉంటాయి.

సిఎం ప్రత్యేక దృష్టి సారించిన ఫోర్త్ సిటీ మెట్రో కనెక్టివిటీ లైన్ కోసం అనేక ఆకర్షణీయమైన ఫీచర్లతో వినూత్న రీతిలో డిపిఆర్ తయారు చేస్తున్నాము. కొన్ని నెలల్లో కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం దీనిని సమర్పించడం జరుగుతుంది. ఈ కొత్త లైన్ డీపీఆర్ మినహా మిగిలిన డీపీఆర్ లను త్వరలో నే రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడతాయి.

ఫోర్త్ సిటీ మెట్రో కనెక్టివిటీ కోసం సుమారు రూ.8,000 కోట్లతో కలిపి మొత్తం రెండవ దశ ప్రాజెక్ట్ కు అయ్యే వ్యయం దాదాపు రూ.32,237 కోట్లు (రూ. 24,237 కోట్లు ం రూ. 8,000 కోట్లు)గా అంచనా వేయబడింది. ఇతర భారతీయ నగరాల్లోని ఇతర మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్‌గా ఈ ప్రాజెక్ట్ అమలు చేయడానికి ప్రతిపాదించబడింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ఎం. దానకిశోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ శ్రీ బి. అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ మిస్ అమ్రపాలి కాటా, ఇతర సీనియర్ అధికారులు ఈ చర్చలో పాల్గొన్నారు.



## మోదీని దించేదాకా బతికే ఉంటా!

- కశ్మీరు ఎన్నికల సభలో అస్వస్థతకు గురై తేరుకున్న వెంటనే ఖర్గే వ్యాఖ్యలు
- వేదికపై కింద పడబోయిన కాంగ్రెస్ చీఫ్

జస్రోటా/జమ్ము, సెప్టెంబరు 29:(నిజం చెపుతాం

జమ్మూకశ్మీరులోని కథువా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తుండగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల ఉగ్రవాదులతో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన హెడ్‌కానిస్టేబుల్‌కు వేదికపై నివాళు లర్పిస్తుండగా.. ఖర్గే కింద పడబోయారు. వెంటనే పార్టీ నేతలు ఆయన్ను పట్టుకున్నారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించిన వెంటనే తేరుకున్న ఖర్గే ప్రసంగాన్ని కొనసాగించారు. "నాకు 83ఏళ్లు. నేనంత తొందరగా ఏమీ చనిపోను. ప్రధాని మోదీని గద్దె దించే వరకు నేను బతికే ఉంటా"అని స్పష్టంచేశారు. తనకు ఇంకా మాట్లాడాలని ఉన్నప్పటికీ నీరసం వల్ల కూర్చుండిపోవాల్సి వస్తోందని, క్షమించాలని ప్రజలను కోరారు. అంతకుముందు ఆయన కాంగ్రెస్.. దేశం కోసం చేసిన పనులను ఏకరువు పెట్టారు. మరోవైపు ఖర్గేకు ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## రూటు మార్చిన హైడ్రా

హైదరాబాద్ సెప్టెంబరు 29:(నిజం చెపుతాం




అక్రమ నిర్మాణమైన జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ అనుమతులు ఉంటే హైడ్రా కూల్చివేయదు. అనుమతులు లేని నిర్మాణాలపై మాత్రమే హైడ్రా ఫోకస్ పెట్టనుంది. ప్రజల్లో వ్యతిరేకత రావడంతో హైడ్రా ఆచీతూచి అడుగులు వేస్తోంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా కూల్చివేతలు చేయాలని హైడ్రా నిర్ణయించినట్లు సమాచారం..హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) రూటు మార్చింది. హై స్పీడ్ కూల్చివేతలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దూకుడు తగ్గించనుంది. ఈ వీకెండ్ హైడ్రా కూల్చివేతల వాయిదా వెనుక గ్రౌండ్ వర్క్ ఉంది. వారాంతం కూల్చివేతల విమర్శలతో.. ఇక సాధారణ రోజుల్లోనే కూల్చివేతలు చేసే యోచనలో హైడ్రా ఉన్నట్లు సమాచారం.

అలాగే లీగల్ టీం సలహాలు తీసుకున్న తర్వాతే కూల్చివేతల ప్రక్రియ కొనసాగనున్నట్లు తెలియవచ్చింది. అక్రమ నిర్మాణమైన జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ అనుమతులు ఉంటే కూల్చివేయరు. అనుమతులు లేని నిర్మాణాలపై మాత్రమే హైడ్రా ఫోకస్ పెట్టనుంది. ప్రజల్లో వ్యతిరేకత రావడంతో హైడ్రా ఆచీతూచి అడుగులు వేస్తోంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా కూల్చివేతలు చేయాలని హైడ్రా నిర్ణయించినట్లు సమాచారం.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి మృతి

హైదరాబాద్ సెప్టెంబర్ 29నిజం చెపుతాం

ఎంపీ రవిచంద్ర తన అల్లుడు డాక్టర్ జే.ఎన్.వెంకట్, సన్నిహితులు వీ.ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పురుషోత్తమ్ రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి,పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను ఎంపీ వద్దిరాజు పరామ ర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.పురుషోత్తమ్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ రవిచంద్ర భగవంతున్ని ప్రార్థించారు

## తిరుమలలో ప్రతీరోజూ పండగ రోజే

- నిత్య కళ్యాణం పచ్చతోరణం తిరుమలలో రోజూ సంబురమే
- ఏడు కొండల్లో గోవింద నామస్మరణ దివ్యక్షేత్రంలో అన్నీ అద్భుతాలే
- ఉత్సవ ప్రియుడిగా శ్రీవారుశ్రీదేవి, భూదేవి సమేతంగా సంబురాలు
- 365 రోజులూ.. 450కి పైగా ఉత్సవాలు



తిరుమల సెప్టెంబరు 29నిజం చెపుతాం

ప్రపంచ ప్రసిద్ధ ఆలయాల్లో తిరుమల ఆలయం ఒకటి. కేవలం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాక వివిధ దేశాల నుంచి భక్తులు శ్రీవారి దర్శనార్థం తరలి వస్తుంటారు. ఏడాది పొడవునా ఆలయం గోవిందనామ స్మరణతో మార్మోగుతుంది. తిరుమల వేంకటేశ్వర స్వామికి 365 రోజుల్లో 450 పైనే ఉత్సవాలు జరుగుతుంటాయి.

తిరుమలలో అన్నీ అద్భుతాలే.. "స్మరణా త్సర్వపాప ఘ్నం స్తవనా దిష్టవర్షిణమ్ దర్శనా న్ముక్తిదం శ్రీనివాసం భజే నిశమ్" అని శ్రీవారిని తలంచిన భక్తులకు అన్ని పాపాలు తొలగిపోతాయని నమ్మకం. అదే విధంగా కోరికలు నెరవేరుతాయని, ముక్తి సంప్రాప్తిస్తుంది అన్నది స్వామి వారి భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఏడాది పొడవునా వేంకటేశ్వర స్వామికి ఉత్సవాలను జరుపుతోంది.భక్తజన ప్రియుడు, ఆశ్రితకల్పతరువు, కోరిన వరాలిచ్చే కోనేటిరాయుడైన వేంకటేశుడు వెలసివున్న తిరుమల దివ్యక్షేత్రంలో అన్నీ అద్భుతాలే జరుగుతాయి.ఉత్సవాల దేవుడిగా శ్రీవారు నిత్య కల్యాణం పచ్చతోరణంగా ప్రసిద్ధి గాంచిన వేంకటాచలంలో ప్రతిరోజూ ఉత్సవమే.సుప్రభాతం, తోమాల, సహస్రనామార్చన వంటి నిత్యోత్సవాలు, అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, పూలంగి, శుక్రవారాభిషేకం వంటి వారోత్సవాలు, రోహిణి, ఆరుద్ర, పునర్వసు, శ్రవణం వంటి నక్షత్రోత్సవాలు, కోయిలా ళ్వార్ తిరుమంజనం, ఉగాది ఆస్థానం, తెప్పోత్సవం, పద్మావతి పరిణయం, జేష్ఠాభిషేకం, ఆణివార ఆస్థానం, పవిత్రోత్సవం, బ్రహ్మోత్సవం వంటి సంవత్సరోత్సవాలతో ప్రతి రోజూ ఒక పండుగగా, ప్రతి పూటా పరమాన్నభరిత నివేదనలతో, ఏడు కొండల వాడు సంవత్సరం పొడవునా పూజలు అదుకుంటూ ఉత్సవాల దేవునిగా ఆరాధింపబడుతున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీజేఐ చంద్రచూడ్



తిరుమల సెప్టెంబరు 29:(నిజం చెపుతాం

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ తిరుమలలో పర్యటి స్తున్నారు. ఆయన తిరుమలలో శ్రీవారిని దర్శించు కున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆయనకు టీటీడీ ఈవో శ్యామలరావు స్వాగతం పలికారు.అనంతరం జస్టిస్ చంద్రచూడ్ గర్భాలయంలో శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆయన కుటుంబ సభ్యులకు పండితులు ఆశీర్వచనాలిచ్చారు. టీటీడీ ఈవో ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిఎస్వో శ్రీధర్, డెప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను: మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట: సెప్టెంబరు 29:(నిజం చెపుతాం

నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంఇచ్చిన హామీలు (%+ఋతీఋత్వవం%) వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ జరిగే వరకు తాను నిద్రపోనని, సీఎం రేవంత్ రెడ్డిని నిద్రపోనీయనని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు అందిస్తే, ఈ ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయంలో దొంగరాత్రి కరెంట్ ఇస్తుంటే.. కేసీఆర్ కడుపు నిండా కరెంట్ ఇచ్చారని అన్నారు.

## అంతటి సత్తయ్య మృతి బాధాకరం..ఆర్థిక సహాయం అందజేత



ప్రజల మనిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 29,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన అంతటి సత్తయ్య,మృతి చెందాడు.వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,5000 ఐదు వేల,రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన ప్రజల మనిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ ఆర్థిక సహాయం జిల్లా ఉపాధ్యక్షులు మంధుగుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటో తు శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాస మల్ల యాదయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,రాచకొండ రమేష్ బాబు,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,చిలువేరుఅంజయ్య,అంతటి ఇస్తారి,గౌడ సంఘం నాయకులు బద్దం యాదయ్య, మారగోని శంకర్,రేవనపల్లి గోపాల్,ఎర్రోళ్ల నరసింహ,మందుగుల శీను,పెద్దగోని బిక్షం, తదితరులు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ ముద్ధంగుల నరసింహ్మా,మండల అధ్యక్షులు శ్రీను నాయక్,లకు సన్మానం



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 29(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా ముద్దంగుల నరసింహ్మా,సంస్థాన్ నారాయణపూరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శీను నాయక్ లను ఇటీవల మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించడం జరిగింది.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముద్దంగుల నరసింహ్మా,శ్రీను నాయక్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, నరసింహ్మారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



రిపోర్టర్ కృష్ణ,నారాయణపురం,సెప్టెంబర్29, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంపుట్టపాక గ్రామానికి చెందిన సుక్క మణెమ్మ,అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు వారి వద్దకు వెళ్ళి పార్థికదేహానికి పూల మాల వేసి వారిని పరామర్శించి అండగా ఉంటాము అని చెప్పి గ్రామశాఖ తరుపున 5000,ఐదు వేల,రూపాయల ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండమీది రాజు,బూత్ అధ్యక్షులు నేలికంటి నర్సింహ్మా,ఈదుల రాకేష్,గుర్రం భాస్కర్,కొలను నరేష్,గండురి అమర్నాథ్,పానుగంటి ప్రసాద్,రమేష్, మల్లేష్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## రూ.100 కొట్టు... మేకపోతును పట్టు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్29(నిజంచెపుతాం)

దసరా పండుగ సమీపిస్తుండడంతో గ్రామాల్లో సందడి నెలకొంటుంది. యాదగిరిగుట్ట తదితర మండలాల్లో దసరా పండుగ సందర్భంగా. యువకులు సరికొత్త స్కీం ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో అమూల్ డైరీ నిర్వహకుడు సుంకే ప్రసాద్ ఆధ్వర్యంలో, వంద రూపాయలు కొట్టు మేకపోతులు పట్టు అని ప్రచారం చేస్తున్నారు.ఈ స్కీం లో 100 రూపాయలు చెల్లించికూపన్ తీసుకుంటే.. కూపన్ ల నుంచి డ్రా తీస్తారు. మొదటి బహుమతిగా10 కిలోల మేకపోతు, రెండవ బహుమతిగా ఒక బ్లాక్ డాగ్ ఫుల్ బాటిల్, మూడవ బహుమతిగా ఒక100 పేపర్స్ ఫుల్ బాటిల్,నాలుగవ బహుమతిగా 2 నాటు కోళ్లు, ఐదవ బహుమతిగా 2 బాయిలర్ కోళ్లు ఇచ్చేటట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా గ్రామాల్లో యువకులు మేక, మందు, నాటు కోడిలా పేరుతో కూపన్ల ధర నిర్ణయించి లక్కీ డ్రా లు ఏర్పాటు చేయడం స్థానికులను ముక్కున వేలు వేసుకునేలా చేస్తుంది. కొందరు పెద్దలు సంస్కృతి ఎటువైపు వెళుతుందని అంటుండగా. మరికొందరు యువకులు ఇలాంటి ఆలోచనలు ఎలా వస్తాయి రా బాబు అంటూ నెట్టింట్లో కామెంట్లు చేస్తున్నారు.

# అమీర్ అలీ ఫౌండేషన్ సేవలు భేష్

- బైక్ మెకానిక్ రాముకు బాసటగా నిలవడం అభినందనీయం
- హమీద్ షేక్ వాట్సాప్ గ్రూప్స్ లో షేర్ చేసిన రాము అభ్యర్థనపై స్పందించిన సమాజసేవకులు



మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణానికి చెందిన అమీర్ అలీ ఫౌండేషన్ సేవలు భేష్ అని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బైక్ మెకానిక్ రాము కుటుంబానికి అమీర్ అలీ ఫౌండేషన్ బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. కాగా, ప్రమాదంలో గాయపడిన రాము తమ కుటుంబానికి సాయం అందించాల్సిందిగా హమీద్ షేక్ వాట్సాప్ గ్రూప్స్ ద్వారా సభ్యులను అభ్యర్థించారు. ఆయన అభ్యర్థనపై ఇప్పటికే పలువురు దాతలు స్పందించి ఆర్థిక సాయం అందించారు. తాజాగా, అమీర్ అలీ ఫౌండేషన్ రాము కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకొచ్చింది. మిత్రులు తాజ్ బాబా, సందీప్ తో కలిసి అమీర్ అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలీ రాము నివాసానికి చేరుకున్నారు. 25 కేజీల బియ్యం బస్తా, నెల రోజులకు సరిపడ నిత్యావసర సరుకులను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. రాము త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మానవతా దృక్పథంతో సాయం అందించేందుకు ముందుకొచ్చిన అమీర్ అలీ ఫౌండేషన్ కు, ఆర్థిక సాయం అందించిన దాతలకు, హమీద్ షేక్ కు కృతజ్ఞతలు తెలిపారు.హమీద్ షేక్

## దక్షిణాది వ్యాపారాల దెబ్బకు మిర్యాలగూడ వ్యాపారస్తుల వ్యాపారం ప్రశ్నార్థకం

మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (నిజం న్యూస్).

ఇటీవల దక్షిణాది రాష్ట్రాల వ్యాపార సామ్రాజ్యాలు మన తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి, స్థానిక వ్యాపారస్తులకు తీవ్రమైన సమస్యలను కలిగిస్తున్నాయి. ఇప్పుడు, మిర్యాలగూడలో కూడా ఈ సంస్థలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించడంతో ఎన్నో చిన్న వ్యాపారులు నష్టపోయి, బయటకు చెప్పుకోలేక నరక యాతన పడుతున్నారు. కిరాణం, మొబైల్, సానిటరీ, బట్టలు, టైల్స్, సిమెంట్ వంటి రంగాల్లో భారీ సంస్థలు పోటీపడి, మన స్థానిక వ్యాపారులకు ఆర్థిక ఇబ్బందులు తెచ్చాయి.చిన్న వ్యాపారస్తులు కడుపునిండా అన్నం తినే పరిస్థితిని కోల్పోయి, పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి కిరాయిలు, షాప్ కిరాయిలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉన్నారు. గుమస్తా జీతాలు కష్టంగా మారి, అప్పులలో చిక్కుకొని, కొందరు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి చేరుకున్నారు. ఈ సంస్థలు హొటళ్లలో ప్లేట్లు కడిగే ఉపాధిని కూడా తమ వైపు తిప్పుకోవడం వల్ల, స్థానిక వ్యాపారస్తుల ఉపాధి పూర్తిగా ప్రశ్నార్థకంగా మారింది.

మిర్యాలగూడ వ్యాపారస్తులు ఇప్పుడు తమ వ్యాపారాలను, బ్రతుకులను కాపాడుకోవడానికి ఏకమవుతున్నారు. స్థానిక వ్యాపారస్తులందరూ సమిష్టిగా ఈ సమస్యను ఎదుర్కొని, తమ బ్రతుకులను కాపాడుకోవాలి. తమ స్వంత వ్యాపారాలు కనుమరుగవుతాయనే భయం గూడచెప్పింది. ప్రతి వ్యాపారస్తుడు ఈ ఉద్యమంలో పాల్గొని, తమ బ్రతుకులను కాపాడుకోవాలని తెలంగాణ యువ విద్యార్థి సంఘం పిలుపునిస్తోంది.ఇట్లు తెలంగాణ యువ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం

## బీజేపీలో పలువురి చేరికలు



దేశ సమగ్ర అభివృద్ధి కోసం బీజేపీలో చేరాలి గుంటిపల్లి సత్యం

యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 29(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండలం లాప్పనాయక్ తండ గ్రామ పంచాయితీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడి పరిపాలన పథకాలకు ఆకర్షితులై ఆదివారం యాదగిరి గుట్ట మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ,ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధీరవత్ మంగ్యా నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దీరవత్ మోతిలాల్ నాయక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



సుదగాని ఫౌండేషన్ చైర్మన్ హరిశంకర్ గౌడ్

మోటకొండూరు: సెప్టెంబరు 29(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఎరోల్ల కిష్టయ్య ఇటీవల మరణించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ వారి సహకారంతో కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చొప్పరి మొగులయ్య ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడు మహేష్, గ్రామ యువజన విభాగం అధ్యక్షులు ఆయిలి నరేష్ గౌడ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంచ ఉపేందర్ యాదవ్,దొంతిరి శ్రీరాంరెడ్డి, సీనీయర్ నాయకులు ముద్దపాక వేణు,ఓర్సు కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసరి నాగరాజు,నాయకులు చామకూరి అంజిరెడ్డి, చామకూర రవీందర్ రెడ్డి,స్వామి,కందుల కృష్ణ, నిలిగొండ మొగిలయ్య, ఆయిలి అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ శిభిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

- దోపిడీ లేని సమాజం,
- సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుదాం..
- రాజారెడ్డి మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్, సెప్టెంబరు 29(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజక వర్గంలోని భువనగిరి, వలిగొండ,పోచంపల్లి, బీబీనగర్ మండల సమితి సభ్యులు, ప్రజా సంఘాల సభ్యుల రాజకీయ శిక్షణ శిభిరం ఆదివారం రోజు భువనగిరి అర్బన్ కాలనీలో పద్మశాలి భవన్లో కామ్రేడ్ ఏశాల అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన జరిగింది. అర్బన్ కాలనీలో ముందుగా ఎర్రజెండాను కామ్రేడ్ పబ్బు యాదయ్య సీనియర్ నాయకులు ఆవిష్కరించి అనంతరం కాలనీ ఊరేగింపు జరిగింది. వారి చేతుల మీదుగా శిక్షణ శిభిరం ప్రారంభించిన,కామ్రేడ్ రాజారెడ్డి మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిక్షణ శిభిరంలో ప్రసంగించారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిన వాగ్దానాలు అమలు చేయకుండా మత రాజకీయాలు చేస్తున్నారనీ అన్నారు పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన 400 సీట్లు సంపాదించలేకపోయారని రాజారెడ్డి విమర్శించారు,సమ సమాజ నిర్మాణం దోపిడీ లేని సమాజం కోసం ప్రజల సమస్యలు,ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు, ప్రజా సమస్యలు పోరాటాలు నిర్వహించడం కారణంగానే శ్రీలంకలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు,ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ మాట్లాడుతూ...బిజెపి మత రాజకీయాలను బిజెపి కార్యకర్తలు మతాలను రెచ్చగొడుతూ పబ్బం గడుతున్నారని అన్నారు అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించి వాటిని తిప్పి కొట్టాలని అన్నారు,గోద శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...సాగు త్రాగు నీటి సమస్యలు మూసి కాల్వ ప్రాణాంతకమైన కారణంగా వేల సంఖ్యలో ఆరోగ్యాలు చెడిపోతున్నాయని అన్నారు ఇక్కడి పాలకులు మూసి ప్రక్షాళన పట్టింపు చేయడం లేదని అన్నారు, జిల్లాలో ప్రధానంగా సాగు త్రాగు నీటి సాధనకై ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు, ఈ శిక్షణ కార్యక్రమంలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాదులో నిరుపేదల ఇండ్లు కూల్చివేతలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 150 మంది నాయకులు పాల్గొన్నారు. శిక్షణ నిర్వాహకులు ఏశాల అశోక్,జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,చెక్క వెంకటేష్,ఏఐవైఎఫ్ అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఏఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శిలు వస్తుపుల అభిలాష్, ఉప్పల శాంతి కుమార్, సిపిఐ మండల కార్యదర్శిలు మర్రిపల్లి రాములు,పోలే పాక యాదయ్య,గోడళ్ళ నాగభూషణ్,కాశపాక దయాకర్,నాయకులు ఎలగందుల అంజయ్య, సలిగంజి వీరస్వామి, దాసరి లక్ష్మయ్య, షర్ఫుద్దీన్,సుద్దాల సాయికుమార్,మహిళలు కోలా మంజుల,ఆస్మా బేగం,రేష్మ,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నవ్య చరణ్ లకు పట్టు వస్త్ర లంకరణ మహోత్సవం: భాస్కరరావు, షోయబ్ దోనేటి ఆశీర్వాదాలు





మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (నిజం న్యూస్) ధోనిటి కృష్ణ నాగమణి గారి కూతురు కుమారుడు నవ్య చరణ్ లకు నూతన పట్టు వస్త్ర లంకరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ముఖ్య అతిథులు గా మాజీ సభ్యులు నల్లమోతు భాస్కరరావు గారు, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, మరియు దోనేటి సైదులు గారు పాల్గొన్నారు.

భాస్కరరావు గారు చిన్నారులను ఆశీర్వదిస్తూ, వారికి భవిష్యత్తులో అన్ని శ్రేయోభివృద్ధులు కలగాలని ఆకాంక్షించారు. అలాగే, వారు మంచి విద్య, సదాచారాలను పెంపొందించుకొని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ గారు కూడా చిన్నారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, కుటుంబానికి సన్మానించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, సన్నిహితులు, మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై, మహోత్సవాన్ని మరింత చక్కగా జరిపించారు.

## పట్టాలు తీసుకున్న లబ్ధిదారులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి...



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని బొమ్మాయి పెల్లి 700 సర్వే నెంబర్లో 105 మందికి పట్టాలు తీసుకున్న లబ్ధిదారులందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఆదివారం తారకరామ నగర్ 12వ శాఖ మహా సభ నిర్వహించగా మహాసభకు కొత్త లక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తారకరామా నగర్ 30 సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి అభివృద్ధి కాలేదని కాలనీపై పాలకుల నిర్లక్ష్యం ఉన్నదని అన్నారు. తారకరామ నగర్ లో ఉన్న సమస్యలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ శాఖ మహాసభలో శాఖ కార్యదర్శిగా వల్దాస్ అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, సభ్యులు మామిడి భారతమ్మ,వల్దాస్ జంగమ్మ,మద్దె బోయిన సుందరయ్య,తూర్పుంటి నరసమ్మ,బండారి నవనీత తదితరులు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంటు వద్దు ఆరోగ్యం ముద్దు



–తెలుగుదేశం పార్టీ

రామన్నపేట సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం)

తెలుగుదేశం పార్టీ రామన్నపేట పట్టణ అధ్యక్షులు బడుగుల రాములు ఆధ్వర్యంలో అదాని సంస్థ రామన్నపేట మండల కేంద్రంలో దాదాపుగా 350 ఎకరాల విస్తీర్ణంలో అంబుజా సిమెంట్ సంస్థను నిర్మించాలనుకుంటుందని, దానికి వ్యతిరేకంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ స్థలాన్ని పరిశీలించి ప్రజలకు అనారోగ్యానికి గురిచేసే సంస్థలు మాకొద్దంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట కార్యదర్శి బత్తుల సత్యం మాట్లాడుతూ ఈ దుమ్ము ధూళి లేపే కంపెనీలు మా మండలానికి రావడానికి వీల్లేదని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఇలాంటి సంస్థలు తీసుకొస్తున్నారని, వీటికి బదులుగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే సంస్థలను తీసుకొస్తే మన ప్రాంతం ఇంకా డెవలప్ అవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ బలమైన నిర్ణయంతో ప్రజల ముందుకు వస్తుంది ప్రజలను అనారోగ్యానికి గురిచేసే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వద్దు ప్రజలకు ఆరోగ్యపరంగా అందుబాటులో ఉండే మెడికల్ కాలేజ్ నిర్మించే విధంగా రామన్నపేట మండలంలో ఉన్న నాయకులందరు ఏకమై అదే స్థలంలో మెడికల్ కాలేజ్ నిర్మించే విధంగా పోరాటం చేస్తామని పిలుపునివ్వడం జరుగుతుందని, కాదని అదాని కంపెనీవారు అక్కడ అంబుజా సిమెంట్ సంస్థ నిర్మిస్తే మాత్రం ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా అందరూ పోరాటం చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్, మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కురుమ మహేందర్, కట్ట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా.. యాదాద్రి భువనగిరి ప్రెస్ (క్లబ్)సొసైటీ




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29(నిజం చెపుతాం)

సెప్టెంబర్ 29ఆదివారం

ఆపదలో ఉన్న జర్నలిస్టులకు భువనగిరి ప్రెస్ (క్లబ్) సొసైటీ అండగా ఉంటుందని సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు, కోశాధికారి ఆరే కుమార్ అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన విలేకరులు దండు కృష్ణ, సుర్వంగ కుమార్ లకు సొసైటీ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆపదలో సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రెస్ క్లబ్ అహర్నిశలు పనిచేస్తుందన్నారు. జర్నలిస్టులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి ప్రెస్ (క్లబ్) సొసైటీ కార్యవర్గ సభ్యులు కూరెళ్ల మల్లేశం,సొసైటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, భువనగిరి కిషన్,గోపి మహేష్, మొహమ్మద్.శానుర్ బాబా,నిమ్మల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పురుషోత్తం రెడ్డి గారికి నివాళులు అర్పించారు



మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (నిజం న్యూస్)

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు తన తండ్రి పురుషోత్తం రెడ్డి మరణంతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) హైదరాబాద్‌లోని ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి చేరుకుని, పురుషోత్తం రెడ్డి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బిఎల్ఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పురుషోత్తం రెడ్డి గారు సుదీర్ఘకాలం పాటు ప్రజలకు అంకితభావంతో పనిచేశారు. వారి మరణం తీరని లోటు" అని వ్యాఖ్యానించారు. తండ్రి మరణం ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి బాధను బిఎల్ఆర్ వ్యక్తిగతంగా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు, వారు పురుషోత్తం రెడ్డి గారికి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు.

## నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో సన్మానం



మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (నిజం న్యూస్)

హైదరాబాదులో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. నల్లగొండ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పోలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, ఇటీవల విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ మదియాష్ గౌడ్‌కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా, మదియాష్ గౌడ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను పెంచేందుకు గ్రామ సర్పంచులు, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లతో జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సన్మాన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య యాదవ్‌తో సమావేశం జరగడం జరిగింది. పలు సమస్యలపై వారితో చర్చలు జరిపినట్లు సమాచారం. అలాగే, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని కూడా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ పోలగోని వెంకటేష్ గౌడ్, ఐఎన్‌టిసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చిట్యాల సయ్యద్, జిల్లా కాంగ్రెస్ కోఆర్డినేటర్ చాపల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒప్పని యాదగిరి, జిల్లా కార్యదర్శి గంగాపురం గణేష్, రాష్ట్ర కన్వీనర్ నల్లగొండ రమేష్, జాతీయ కోఆర్డినేటర్ అంబర్పేట శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిల్లో పోలీసుల విస్తృత తనిఖీలు



యాదగిరిగుట్ట,సెప్టెంబర్29 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణంలో పలు లాడ్జిల్లో పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు.పట్టణంలో యాత్రికులు బస చేసే లాడ్జిల్లో రికార్డులను సీఐ రమేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లాడ్జిలో బస చేసే యాత్రికుల వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని,అందరి వివరాలు రికార్డులో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు.చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలు వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చౌటుప్పల్,సెప్టెంబర్ 29(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-06బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు కొయ్యలగూడెం పరిధిలోని బాలాజీ గార్డెన్స్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఆనాడు తాము చదువుకున్న రోజులను,తరగతి గదిలో తాము చేసిన అల్లరులను గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం ఎవరెవరు ఎక్కడెక్కడ ఉంటున్నారు,ఏయే పనులు చేస్తున్నారని ఒకరినొకరు అడిగి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఉపాధ్యాయులు హనుమంతరావు, నాగయ్యలతో పాటు స్వీపర్ ఏట్టమ్మలను పూలమాలలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు తాము చదువుకున్న పాఠశాలను పూర్వ విద్యార్థులంతా సందర్శించారు.ఆనాడు తాము చదువుకున్న తరగతి గదిలో కూర్చొని, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో కొండల్,మురళి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహ్మా,హంస, శ్రీఖల,నిర్మల,సంధ్య, స్నేహితులందరూ పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో రైతు గోవిందు మృతి



మాడుగుల పల్లి మండలం సెప్టెంబర్ 29 (నిజం చెప్తాం)

మాడుగుల పల్లి మండలం చింతలగూడెం గ్రామానికి చెందిన లొడంగి గోవిందు యాదవ్ రోజు మాదిరిగానే పొద్దున్నే ఉదయం 7:30 కు సమయంలో పొలం దగ్గరికి వెళ్ళాడు అక్కడ పొలంలో ఉన్నటువంటి వైర్లు ప్రమాదవశత్తు గోవిందు కు కరెంట్ షాక్ కొట్టడంతో పొలంలోనే అక్కడక్కడే మృతి చెందాడు అతనికి భార్య కూతురు కుమారు ఉన్నారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మాడుగులపల్లి ఎస్సై వివరాలు తెలుసుకొని ఆదుకుంటామని చెప్పారు

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు అధ్యక్షులుగా పూసపెల్లి శ్రీనివాస్ ఎంపిక పట్ల హర్షం



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 29 నిజం చెపుతాం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరా నారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు పట్టణ కమిటీ తుంగతుర్తి రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా పూసపెల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మడిపెద్ది వెంకన్న అక్కెనపల్లి రాములు ప్రధానకార్యదర్శి వడ్లకొండ వెంకన్న కోశాధికారి నారాయణదాసు నాగరాజు సంయుక్త కార్యదర్శి నారాయణదాస్ సోమన్న ను ఎన్నుకోవడం జరిగింది. దీనితో తీసుకున్న మంచి నిర్ణయం పట్ల మండలంలోని రజక సంఘ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పూసపెల్లి యాదగిరి. వడ్లకొండ శ్రీను. నారాయణాయ దాస్ నర్సయ్య. భద్రయ్య. శ్రీను.నాగయ్య. రమేష్. నరేష్. అంజి. సతయ్య.సైదులు. నరేందర్. వెంకన్న. సతీష్. శివ తదితరులు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణలో భావితరాలకు బాసట.. హైడ్రా

### కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 29 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర ప్రజలారా భయపడకండి ఆలోచించండి ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మకండి తెలంగాణలో భావితరాలకు బాసటగా రానున్న రోజుల్లో హైడ్రా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భవితకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ ఇస్తుంది ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరద బాధితులకు వేలకోట్ల నష్టం ఏర్పడుతుంది దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరద సహాయక చర్ల కోసం ఎన్ని వేల కోట్లు ఇచ్చినప్పటికీ అరకొరగా సాయం అందుతుంది దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి .గత 60 సంవత్సరాల కాలంలో అనేక పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు అయినప్పటికీ ఆ ప్రభుత్వంలో వైఫల్యం కారణంగా నిరంతరం ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడడం జరుగుతుంది. దీనికి ముఖ్య కారణం తెలంగాణ రాష్ట్రంలో ఉండబడినటువంటి చెరువులు కుంటలను ఆక్రమించుకొని ఇండ్లు పార్కులు ఎన్కన్వెన్షన్లు నిర్మించడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయి దీనిని నిర్మూలించడానికి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు హైడ్రా అనే సంస్థను స్థాపించి .రాష్ట్రంలో ఉండబడిన ఉమ్మడి ఆస్తులైన చెరువులు కుంటలను భవిష్యత్ తరాలకు అందించాలన్నటువంటి లక్ష్యంతో ప్రకృతి వైపరీత్యాలను నిర్మూలించాలనే కాంక్షతో ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా పటిష్టమైన ఆలోచన విధానంతో ముందుకు వెళ్లి రాష్ట్ర అభివృద్ధిని కోరుకోవడం జరుగుతుంది కావున ప్రతిపక్ష నాయకులు గోరంతలు చేయకుండా, మేధావులు విద్యార్థి సంఘ నాయకులు ప్రజలు ఆలోచించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు...

## అక్షర ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా మల్లెపాక రవీందర్ ఎంపిక పట్ల హర్షం...



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 29 నిజం చెపుతాం

అక్షర ఫౌండేషన్-రాష్ట్రస్థాయి ప్రతిభాపురస్కారాలప్రధానోత్సవం-2024 కి గాను సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై శనివారంసూర్యాపేట జిల్లా కేంద్రంలో లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన అవార్డుకార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ్ కుమార్ రెడ్డి , విచ్చేసిన ముఖ్య అతిథులచేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ నా కృషిని,పనితీరును,ప్రతిభను గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగాఎంపిక చేసినందుకు -అక్షర ఫౌండేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్-తెలంగాణ, సూర్యాపేట వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దీనితో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక పట్ల తోటి పాఠశాల ఉపాధ్యాయ బృందం మేధావులు ,వివిధ రాజకీయ పార్టీ నాయకులు, దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

## "ఏఈఓ నుండి ఏఈఈ" గా కారింగుల గోపి



పెన్ పహాడ్ సెప్టెంబర్ 29 నిజం చెపుతాం:

మండల పరిధిలోని దుపహాడ్ క్లస్టర్ లో వ్యవసాయ విస్తరణ అధికారిగా(ఏఈఓ) విధులు నిర్వహించిన కారింగుల గోపి ఇటీవల విడుదల అయిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) ఫలితాల్లో ఇరిగేషన్ శాఖలో ఏఈఈ ఉద్యోగం సాధించి ఏఈఓ ఉద్యోగానికి రాజీనామా చేసి చౌటుప్పల్ లో ఈ నెల 27న ఏఈఈ ఉద్యోగంలో జాయిన్ అయ్యాడు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 2018 నుండి ఆరున్నర ఏళ్లు దూపహాడ్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ) పని చేయడం తన అదృష్టమని, ఆరేళ్లలో తనకు రైతులతో గల అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రైతు సమాచార సమగ్ర సర్వే, భూసార పరీక్ష , రైతుబంధు, రైతు బీమా, పిఎం కిసాన్, పంటల నమోదు, పంటనష్టం సర్వే, పంట కోత ప్రయోగాలు, ధాన్యం సేకరణ, ప్రస్తుత రుణమాఫీ మొదలగు రైతు సంక్షేమ పథకాల అమలులో తనకు సహకరించిన దూపహాడ్ క్లస్టర్ సమస్త రైతులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అభ్యుదయ రైతులకు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్లకు, ఎరువుల డీలర్లకు, సొసైటీ సభ్యులు, తదితరులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోపి కొత్తగా చేరిన ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకోవాలని, మరెన్నో అత్యున్నత స్థానాలు చేరాలని క్లస్టర్ రైతులు ఆకాంక్షించారు.

## రైళ్లో జాగిలాలతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 29:

అనంతపురం రైల్వేస్టేషన్లో పోలీసులు జాగిలాలతో ప్రశాంతి ఎక్స్ప్రెస్ రైల్లో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. త్రీ టౌన్ ఎస్సై గోపాలుడు ఆధ్వర్యంలో పోలీసులు రైల్లో జాగిలాలు సాయంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా గంజాయి,మద్యం సారా, డ్రగ్స్ రవాణా కాకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్లో కూడా జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు.

## భార్య గొంతు కోసి భర్త పరార్.. మృతి



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 29:

కట్టుకున్న భర్తే కాల యముడు అయ్యాడు. పుట్టింటికి వెళ్ళిన భార్య తిరిగి రాలేదని కత్తితో గొంతు కోసి పరాయిడయ్యాడు. ఘటన గుమ్మ గుట్ట మండలంలోని కల్లగోడు లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కల్లగోడుకు చెందిన బోయ జ్యోతి(26)ని గలగల గ్రామానికి చెందిన హౌనూర్ స్వామికి ఇచ్చి 8 ఏళ్ల క్రితం వివాహం చేశారు. ఇటీవల భర్తతో గొడవపడి పుట్టింటికి వచ్చింది.తిరిగి రాలేదని భర్త ఈ దారుణానికి ఒడిగట్టాడు.

## ఘర్షణలో కిందపడి వ్యక్తి మృతి



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 29:

పెద్దపప్పూరు మండలం నరసాపురంలో ఆదివారం దారుణం చోటుచేసుకుంది. గ్రామంలోని ఎస్సీ కాలనీ లో వెంకటేష్-ఆదినారాయణ మధ్య చిన్నపాటి విషయంపై ఘర్షణ జరిగింది.ఇరువురు ఒకరిపై ఒకరు బహుబకి దిగారు.ఈ క్రమంలో ఆదినారాయణ వెంకటేష్ కిందికి తోసేసాడు. దీంతో ఆదినారాయణ కింద పడి మృతి చెందాడు. ఘటన సంబంధించి పూర్తి వివరాలు తీయాల్సి ఉంది. కేసు దర్యాప్తు చేపట్టారు.

## ముళ్ళపూడి బాపిరాజు ని పరామర్శించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28:

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి ముళ్ళపూడి వెంకటరత్నం స్వర్గస్తులైనారు. వారి చిత్ర పటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో %మీాచీ% చౌదరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హైవేతో రోడ్డు ప్రమాదం.. 10 మంది కూలీలకు గాయాలు



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 29:

దాళ్లదిన్నె మండలం కలగాసపల్లి క్రాస్ వద్ద హైవేపై ఆదివారం అర్ధరాత్రి దాటాక రోడ్డు ప్రమాదం జరిగింది. మహబూబ్నగర్ జిల్లా కొత్తపేటకు వెళ్తున్న ఐచర్ వాహనాన్ని బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్ బస్సు వెనుక నుంచి ఢీకొంది. ప్రమాదంలో పదిమంది కూలీలు బస్సు కండక్టర్ గాయపడ్డారు. వారిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. కూలీలు అంతా మహబూబ్నగర్ వాసులు.

## సోలార్ విద్యుత్ కు యోచన

పార్వతీపురం, సెప్టెంబర్ 29(నిజం చెపుతాం ప్రతినిధి)



పార్వతీపురం మన్యం జిల్లా యంత్రాంగం ప్రధానమంత్రి సూర్య ఘర్ (మఫ్ట్ బిజిలీ యోజన) కింద జిల్లాలో సౌర విద్యుత్ను వినియోగించుకోవాలని యోచిస్తోంది. పి. ఎం సూర్య ఘర్ దేశంలో గృహాలకు ఉచిత విద్యుత్ను అందించడానికి ఉద్దేశించిన ప్రభుత్వ పథకం. ఈ పథకాన్ని 2024 ఫిబ్రవరి 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద గృహాల పైకప్పులపై సోలార్ ప్యానెల్లను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీతో అందించడం జరుగుతుంది. సోలార్ ప్యానెళ్ల ఖర్చులో 40 శాతం వరకు సబ్సిడీ వర్తిస్తుంది.

ఈ పథకం కింద, గృహాలకు తగిన రూఫ్టాప్ సోలార్ ప్లాంట్ కెపాసిటీని నిర్ణయించవచ్చు. సగటు నెలవారీ విద్యుత్ వినియోగం (యూనిట్లు) ఖర్చు తగ్గుతుంది. పథకం కింద, 150 యూనిట్ల వరకు విద్యుత్ కు, 1 నుండి 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ ప్యానెల్ లు అవసరం. దీనికి రూ.30 వేల నుండి 60 వేల వరకు సబ్సిడీ లభిస్తుంది. 150 నుండి 300 యూనిట్ల వరకు 2 నుండి 3 కిలోవాట్ల సామర్థ్యం సరిపోతుంది. సబ్సిడీ రూ. 60 వేల నుండి 78 వేల వరకు అందుతుంది. 300 కంటే ఎక్కువ యూనిట్ల పవర్ కు 3 కె వి కంటే ఎక్కువ సామర్థ్యం ఉంటే సరిపోతుంది. రూ.78 వేల వరకు సబ్సిడీని పొందేందుకు అర్హత ఉంటుంది.

జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ జిల్లా అవసరాలకు మంచి పథకం అన్నారు. గృహాలకు ఉచిత విద్యుత్తు కోసం ఈ పథకం ప్రయోజనకరమని, ప్రభుత్వానికి కూడా విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచుటకు, కర్బన ఉద్గారాలను తగ్గించుటకు మంచి పథకమని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో హాస్టళ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, కార్యాలయాలకు ప్రభుత్వ సంస్థలకు ఈ పథకం ప్రయోజనాలను వినియోగించుకోవాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. దీన్ని పెద్దఎత్తున వినియోగించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మిగులు యూనిట్లను కూడా గృహస్తులు విక్రయించవచ్చని ఆయన చెప్పారు. ఆసక్తి ఉన్న కుటుంబాలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## డా . బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్న కృష్ణమూర్తి



పార్వతీపురం సెప్టెంబరు 29(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధమిత్ర కే. కృష్ణమూర్తి( %ఎజ% 1273). తమ సేవలకు మెచ్చి డా. బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డ్,(2024 )ఆదివారం అందుకున్నారు . విశాఖపట్నం లోని జిల్లా పబ్లిక్ గ్రంధాలయం లో జి. ఎస్.హెచ్. ఎమ్ అకాడమీ డైరెక్టర్ అండ్ చైర్మన్ డా.ఎమ్.వి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హై కోర్ట్ న్యాయవాది బంగారి జార్జి, ఆంధ్ర విశ్వవిద్యాలయం హింది ప్రొఫెసర్ సూరప్పడు, విశాఖపట్నం ఆర్.జె.డి ప్రెసిడెంట్ నమ్మి అప్పలరాజు, హ్యూమన్ రైట్స్ స్టేట్ చైర్మన్ కొండవిల్లి లక్ష్మి , విశాఖపట్నం లోని ప్రముఖులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## బెదిరింపులకు గురై యువకుడు మృతి





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)29- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలంలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన పోకల శ్రీనివాసరావు (22) గుంటూరు అరండల్ పేటలో హిందూ కాలేజీలో చదువుతూ హాస్టల్లో ఉంటూ కంప్యూటర్ నేర్చుకుంటూ ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన యువతితో మూడేళ్లగా ప్రేమించుకుంటున్నారు. యువతి బంధువులు పోకల శ్రీనివాసరావును బెదిరించడంతో ఈ నెల 24న పురుగు మందు తాగగా గుంటూరు జి జి హెచ్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ ఘటనపై గుంటూరు అరండల్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## పొన్నూరులో 3-కె రన్ నిర్వహించిన మునిసిపల్ అధికారులు



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)29- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,లోని పొన్నూరులో నందు ఆదివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మునిసిపల్ సిబ్బందితో కలిసి 3కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## వైసిపి మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నానిపై చీటింగ్ కేసు నమోదు



ఏలూరు సెప్టెంబర్ 29( నిజం పత్రిక ప్రతినిధి) : వైసిపి మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, మరికొందరు పైన కోర్టు ఆదేశాల మేరకు శనివారం రాత్రి ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో చీటింగ్ కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు వైకాపా నాయకుడు గిరిశాల వరప్రసాద్, సుధీర్ బాబు, జీలు ఖాన్, కూరెళ్ళ రాంప్రసాద్, ప్రైవేటు వైద్యులు సునీల్ సందీప్ రెసిడెన్సి ప్రెసిడెంట్, కార్యదర్శి పైన కేసు నమోదు చేశారు .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో స్థానిక శాంతినగర్ కు చెందిన అవుటపల్లి నాగమణి ప్రచారంలో పాల్గొన్నారు. శాంతినగర్ లోని రెసిడెన్సి నాలుగవ అంతస్థు లో ప్రచారం ముగించుకుని అందరూ లిఫ్టు ఎక్కారు. అది ఫెయిల్ అయి కిందకు పడిపోవడంతో అందరూ ఒకరిపై ఒకరు పడడంతో నాగమణికి గాయాలు కావడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. సచివాలయం వాలంటీర్లు కూడా ఉన్నందున ఎన్నికల సంఘంతో ఇబ్బందులు వస్తాయని విషయాన్ని బయటకు పొక్కనీయలేదు. బాధితురాలు నాగమణికి వైద్య ఖర్చులు పెట్టుకుంటామని, ప్రమాద బీమా వచ్చేలా చేస్తామని. కుటుంబాన్ని ఆదుకుంటామని అప్పట్లో వాళ్ల నాని హామీ ఇచ్చారు. తరువాత పట్టించుకోలేదు. నష్టపరిహారం కూడా రాలేదు. బాధితురాలు గట్టిగా అడగగా నాయకులు బెదిరించారు. తరువాత నష్టపరిహారం ఇవ్వకపోగా, పట్టించుకోకపోవడంతో బాధితురాలు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## కిడ్నీ భాదితుని గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28:

రెండు కిడ్నీలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంబాజీపేట మండలం మొసలపల్లి నక్కావారిపేటకు చెందిన బూల వంశీ రామ్ కు అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సాయం అందించారు.ఆదివారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలోవంశీ రామ్ తల్లిదండ్రులకు రూ.10 వేల చెక్కును రమణారావు అందజేశారు. వంశీ రామ్ తల్లిదండ్రులురమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సరెళ్ళ రామకృష్ణ, పినిపే జయరాజు, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడిమిల్లి శ్రీను, ఉండ్రు రాజు ( జోసెఫ్),రాజా తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక అసమానతలను ప్రశ్నించిన కవి గుర్రం జాషువ

29 సెప్టెంబర్ (నిజం న్యూస్

విశ్వ కవి, కళా ప్రపూర్ణ, గుర్రం జాషువా 128 వ జయంతి , బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ తర్వా తదళిత,బహుజన సమాజాన్ని ప్రభావితం చేసిన, ప్రేరేపించిన, పౌరుషం నింపిన వ్యక్తులలో గుర్రం జాషువా, ఆయన కవితలు వున్నవి. ఆయన అనుభవించిన వివక్షత, ఆవేదన,ఆక్రోషం ఆయన రాసిన పద్యాలలో ప్రతిబింబించడవ్నే కాకు%శీ%డా ఆయా సందర్భాలలో ప్రజా జీవితంలో ఎదురైన సంఘటనలకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అద్దం పట్టేవిగా వున్నాయి. ఇటువంటి సంఘటనలు అనుభవించాము, ఆ మహానుభావుల స్ఫూర్తితో వాటిని అదిగమిస్తూ వస్తున్నారు.

# శాస్త్రవేత్త సేవలు చిరస్మరణీయం

**సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ**

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28: వైద్య శాస్త్రవేత్త, ఆయుర్వేద వైద్య పరిశోధకులు ఆయుర్వేదపండితులు శ్రీ దివి గోపాలాచార్యులు గారి వర్ధంతి సందర్భంగాలిమరియు ఎలక్ట్రో కార్డియోగ్రామ్ (ఇ సి జి) ను ఆవిష్కరించిన శాస్త్రవేత్త శ్రీ విల్లెం ఐంతోవెన్ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో గొప్ప వైద్య శాస్త్రవేత్త, ఆయుర్వేదపండితులు శ్రీ దివి గోపాలాచార్యులు గారి వర్ధంతి సందర్భంగా మరియు ఎలక్ట్రో కార్డియోగ్రామ్ (ఇ సి జి) ను ఆవిష్కరించిన శాస్త్రవేత్త శ్రీ విల్లెం ఐంతోవెన్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.శ్రీ దీవి గోపాలాచార్యులు అక్టోబర్ 10,1872 లో జన్మించారు. వైద్య శాస్త్రవేత్త, ఆయుర్వేద పండితులు. 1917లో ఆయన అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి దేశవ్యాప్తంగా ఆయుర్వేద అభివృద్ధికి కృషిచేశారు. ఆయుర్వేద వైద్యానికి ప్రఖ్యాతిపొందిన గోపాలాచార్యులు దేశవ్యాప్తంగా ఆయుర్వేదాన్ని ప్రచారం చేయడంలోనూ, విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయడంలోనూ ప్రశస్తిపొందారు. ఆయా ప్రాంతములలోని ప్రకృతివనరులను, మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ సమయంలో (1894-95) కలరా, ప్లేగు వ్యాధులు దేశమంతా వ్యాపించి ఉన్నాయి. సరైన చికిత్స, ప్రామాణిక మందులు లేక వందలాది మంది మృత్యువాత పడటం చూసిన ఈయన మనసు తల్లడిల్లి పోయింది.బెంగళూరులోని థియోసాఫికల్ సొసైటీ వారి ఆసుపత్రిలో వైద్యులుగా చేరి చాలాకాలం వైద్య సేవలు అందిస్తూ, శాస్త్రానుభవాన్ని సంపాదించారు. 1898-99 లో బెంగళూరు నగరాన్ని భయంకర ప్లేగు వ్యాధి చుట్టుముట్టింది. ప్లేగు, కలరా వ్యాధుల నిరోధానికి ప్రాచీన సంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించుకొని "శతధౌత ఘృతం" "హైమాది పంక్రమ్ (పానకం)" అనే రసాయనాలను సృష్టించి ఔషధ రూపంలో వ్యాధిగ్రస్తులకు అందించారు. ఆ విధంగా ప్రజలకు ఎంతో మేలు చేకూర్చారు.ఈయన వైద్య సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన "ఆయుర్వేద మార్తాండ", "భిషఙ్మణి", "వైద్యరత్న" బిరుదులు అందుకున్నారు.ఆయుర్వేద వైద్య ప్రక్రియలో నూతన ఆవిష్కారాలు చేసి, ఆయుర్వేద వైద్యానికి పునఃప్రాణప్రతిష్ఠ చేసి, యావద్భారత ఖ్యాతి గాంచిన ఏకైక ఆంధ్రుడు.ఈయన 1920, సెప్టెంబరు 29 న మృతి చెందారు. ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# ఆదాయం ఘనం... వసతులు శూన్యం

**-భీమడోలు,గుండుగొలను వారపు సంతల్లో అసౌకర్యాలు**



-దుకాణాల వద్ద అపరిశు వాతావరణం పట్టించుకోని కార్యదర్శులు

ఏలూరు సెప్టెంబర్ 29 ( నిజం పత్రిక ప్రతినిధి) : ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు, గుండుగొలను గ్రామ పంచాయతీలకు వారపు సంతల నుంచి ఆదాయం వస్తున్నా మౌలిక సదుపాయాలు లేక పోవడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గుండుగొలను, భీమడోలు వారపు సంతల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో ప్లాస్టిక్ పట్టాలు కట్టుకొని, వాటి కింద కూరగాయలు విక్రయిస్తున్నారు. ఎండాకాలం చెట్ల కింద క్రయ విక్రయాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సంతల ద్వారా ఏటా ఆదాయం వస్తున్నా గత వైకాపా ప్రభుత్వ పాలనలో చిన్నపాటి షెడ్లు కూడా ఇక్కడ ఏర్పాటు చేయలేదు. అలాగే తాగునీటి వసతులు లేవని వ్యాపారులు వాపోతున్నారు. మండల కేంద్రం భీమడోలు గ్రామం వారపు సంత ప్రతి బుధవారం జరుగుతుంది. ఇక్కడ వేసవి, వర్షాకాలంలో పట్టాలు కట్టుకొని కూరగాయలు విక్రయిస్తున్నారు. ఏటా గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల కు పైగా సంతల ద్వారా ఆదాయం సమకూరుతోంది. ఏళ్లు గడుస్తున్న కనీసం చిన్నపాటి షెడ్లు కూడా ఏర్పాటు చేయలేదు. అలాగే కనీస వసతులు లేకపోవడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుండుగొలను ప్రతి మంగళవారం కొత్త వాటర్ ట్యాంక్ మార్కెట్ ప్రాంతంలో జరుగుతోంది. ఇక్కడ వర్షం వస్తే వ్యాపారులు ప్లాస్టిక్ పట్టాలు కట్టుకొని కూరగాయలు, ఇతర సరుకులు విక్రయిస్తున్నారు. సరిహద్దు గ్రామాల ప్రజలకు దగ్గర కావడంతో ప్రతి మంగళవారం జరిగే సంతకు జనాల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. పెద్ద వర్షం వస్తే బురదలో జనాలు నడవాల్సిందే. ఈ వారపు సంత ద్వారా గ్రామ పంచాయతీకి ఏటా రు. 4 లక్షల వరకు ఆదాయం వస్తున్నా ఎలాంటి వసతులు లేవు. ఏటా వేలంపాట ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయం పెంచుకుంటున్నా మౌలిక సదుపాయాల కూసే లేదు. కార్యదర్శి వివరణ గుండుగొలను వారస సంతలో వ్యాపారుల కోసం కనీస సౌకర్యాలు, అభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఏమైనా తయారు చేశారా? అని నిజం పత్రిక ప్రతినిధి పంచాయతీ కార్యదర్శి వి.వి మురళీకృష్ణ మోహన్ వివరణ కోరగా తనకు బయట వేరే పని ఉందని సమాచారం చెప్పే తీరిక నాకు లేదని దురుసుగా బయటకు వెళ్లిపోయారు.

## ఐడియల్ విద్యాసంస్థల అధినేత రావులపల్లి ఉషారాణిచిరస్మరణీయురాలు...అపాస్మా అధ్యక్షులు షేక్ రియాజ్





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)29- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు నీతి నిజాయితీ క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు ఐడియల్ విద్యాసంస్థల అభినేత్రి రావులపల్లి ఉషారాణి అని అపాస్మా అధ్యక్షులు షేక్ రియాజ్ కొనియాడారు.ఐడియల్ విద్యాసంస్థల అభినేత్రి రావులపల్లి ఉషారాణి సంతాప సభ స్థానిక పరందయ్యా కన్వెన్షన్ హాల్ నందు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు బొద్దులూరు లక్ష్మీ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముందుగా ఉషారాణి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ 48 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఐడియల్ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తూ పొన్నూరు పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఉషారాణికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యాసంస్థలు నడపటం లో సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడులను ఎదుర్కొన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు ప్రధాన లక్ష్యంగా నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తూ ముందుకు నడిపించిన ఉషారాణి అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు. సాయి ఆదర్శ స్కూల్ అభినేత్రి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉషారాణికి చాటి మరొకరు లేరని ఆమె పేర్కొన్నారు. ఆదర్శ విద్యార్థుల్ని తయారు చేయడ మే లక్ష్యంగా ఐడియల్ విద్యాసంస్థను నడిపి ఉషారాణి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. ఫీజు కట్టలేని పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంలో ఆమెకు చాటి మరొకరు లేరన్నారు. రిటైర్డ్ బ్యాంక్ ఆఫీసర్ బాలస్వామి మాట్లాడుతూ రావులపల్లి ఉషారాణి ఐడియల్ విద్యాసంస్థ నెలకొల్పి ఎల్ కె జి నుండి పిజి వరకు ఒకే చోట అందించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. అన్ని దానాల కన్నా విద్యాదానం చాలా గొప్పది అన్న దాన్ని నమ్మి విద్యాభివృద్ధి కోసం తనవంతు కృషి చేశారన్నారు. ఎందరికో భవిష్యత్తును పూల బాటలు వేసిన ఆమె తిరస్మరణీయురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి ఉషారాణి కుమారులు శివగోపాల్, శ్రీకాంత్ ,శ్రీ కృష్ణ, కోడలు అనురాధ, గురుబాలు ,పాలడుగు శంకర్రావు, కందుల శివ, సరళ, డాక్టర్ శివకుమార్, డాక్టర్ కీర్తి, డాక్టర్ వెంకటరమణ, పూర్వ విద్యార్థులు సిద్ధార్థ, నాగావాసు, కళ్యాణ్ ,ఖాదర్ ,ఉదయ్ బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన వీడు గ్రామంలో మన ఇల్లు మన గౌరవం అవగాహన కార్యక్రమం

ఏలూరు సెప్టెంబర్ 29 (నిజం పత్రిక ప్రతినిధి)

ప్రధానమంత్రి ఆవాస్ యోజన బీఎల్ సి పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులకు శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంపై దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పన వీడు సచివాలయంలో శనివారం పరిజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వ పాలనలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులు పొందడానికి పెండింగ్ ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకుండా వదిలేసిన పిల్ల నిర్మాణాలను మార్చి 2025 లోగా పూర్తిచేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించడం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని అప్పన్న వీడు సచివాలయం కార్యదర్శి సిహెచ్ పద్మారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతాహి సేవ, ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమాలను కరపత్రాల ద్వారా వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పావులూరి రామారావు బెక్కం లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు గరికపాటి చంటి, వడ్డీ వాసవి దేవి, లబ్ధిదారులు గ్రామ ప్రజలు, హౌసింగ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి



మంచిర్యాల జిల్లా (నిజం చెబుతాం) సెప్టెంబర్ 29మంచిర్యాల జిల్లా కేంద్రం లోని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం లో ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ గారి చేతుల మీదుగా విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.అలాగే జిల్లా కు చెందిన పలువురు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.గౌరవ అధ్యక్షులు కార్పెంటర్ సంఘం నస్పూర్ టౌన్షిప్ తొలి కుంట్ల శ్రీనివాస చారి,పట్టణ అధ్యక్షులు- సజ్జనకు జగదీశ్వర చారి ,ప్రధాన కార్యదర్శి- తాటికొండ రాజేశం చారి,కోశాధికారి- మాటూరి సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులు- శ్రీమంతుల రాజవీరు చారి,స్వర్ణకార సంఘం నస్పూర్ మాజీ అధ్యక్షులు- శ్రీరామోజు సంతోష్ చారి, స్వర్ణకార సంఘం వ్యవస్థాపకులు- తొలి కుంట్ల రాజా చారి,జిల్లా నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి,శ్రీరామోజు రాజా మొగిలి చారి, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మట్టల రమేష్ చారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మియాపురం వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల, ఉపాధ్యాయుల సదస్సు

### - ముఖ్య అతిథి గా వూట్కూరు నరేందర్ రెడ్డి
### - పట్టభద్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయండి. ఎర్రంశెట్టి మునిందర్




వెల్గటూర్ సెప్టెంబర్ 29(నిజం చెపుతాం )వెల్గటూర్, ధర్మారం, గొల్లపెల్లి, ధర్మపురి పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల సదస్సు ను ధర్మారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డబ్బు సంపాదించాలని కాని ఆస్తులు కాపాడాలనుకోవాలని కాని నేను ముందుకు రావడం లేదు కేవలం సేవా చేయాలనే ఉద్దేశంతో నేను మీ ముందుకు వస్తున్నాను. కావున నన్ను మీరు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల ఎం ఎల్ సి గా గెలిపించని కోరుకుంటున్నాను. అదేవిదంగా ప్రతి ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు సంబందించిన హెల్త్ కార్డు గురించి చాలా మంది నా వద్దకు వచ్చి చెప్పడం జరిగింది. హెల్త్ కార్డులను ఇప్పించడని నా వంతు కృషి చేస్తానని చెప్పారు. ఎం ఎల్ సి అయిన తరువాత నా యొక్క జీతాబత్యాలు మొత్తం కూడా పేద విద్యార్థుల ఉపయోగిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో శాన్వి డిఫెన్స్ కరస్పడెంట్ ఎర్రంశెట్టి మునిందర్, అల్ఫోర్స్ వైస్ ప్రిన్సిపాల్ నీలం శ్రీనివాస్,పెద్దురి భరత్, సంకోజు నరేష్, సురేష్, అక్కల సతీష్, చింతల రవీందర్,దేవి అంజయ్య, నారాయణ, సుధాకర్, బత్తిని నాగరాజు,దేవేందర్,వివిధ స్కూల్ యాజమాన్యలు, ఉపాధ్యాయులు,కళాశాల యాజమాన్యలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## గురువును సన్మానించిన పూర్వ విద్యార్థుల



అల్లాదుర్గం సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం) అల్లాదుర్గం.. అల్లాదుర్గం ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన ధనుంజయను మండల పరిధిలోని చిల్వర్ గ్రామ పూర్వ విద్యార్థులు ఆదివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఇదివరకు అల్లాదుర్గం జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ధనుంజయ గౌడ్ విద్యాశాఖ ఉన్నతాధికారుల ఎంఈఓ గా నియమించడంతో చిన్ననాటి నుండి గురువుగా విద్యాబుద్ధులు నేర్పిన ఆయనను చిల్వర్ పూర్వ విద్యార్థులు సత్కరించారు ఈ కార్యక్రమంలో అరవింద్ గౌడ్, రాజా గౌడ్,సాయిబాబా, భూమిరెడ్డి, అలీముద్దీన్ తదితరులు ఉన్నారు.

## పతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు



### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29( నిజం న్యూస్ )ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం శివ సాయి గార్డెన్ నాగారం లో జరిగిన పోలీస్ రంగారెడ్డి (గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు) పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కుషాయిగూడ హెడ్ మాస్టర్ గా సేవలు అందించిన రంగారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు అని ఆయన అన్నారు.ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేశాడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఎం ఈ ఓ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వేధింపులతో దళిత సింగరేణి కార్మికుడు ఆత్మహత్యాయత్నం

### - ప్రాణాపాయ, స్థితిలో ఉన్న కోరే శంకర్ పరామర్శించిన బహుజన్ సమాజ్ పార్టీ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(నిజం న్యూస్ ):- పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకిల్లా రాజనర్సయ్య నాయకులు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మారపెల్లి రవికుమార్,రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు మహాంకాళి మహేష్, ఉపాధ్యక్షులు నీలపు గణేష్, బహుజన్ సమాజ్ పార్టీ రామగుండం అసంబ్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు రాత్రి సింగరేణి ఏరియాఆస్పత్రిలో,,, చికిత్స పొందుతున్న సింగరేణి ఆర్జీవన్ 11 ఏ ఇంక్లైన్ సింగరేణి దళిత కార్మికుడు కోరే శంకర్ తన నివాసం గాంధీ నగర్ ఇంటి సమీపంలోని పద్మశాలి కులానికి చెందిన.. మాటేటి కనకరాజు మాటేటి మౌనికలు, అకారణంగా చెప్పుతో కొట్టి ఎస్సీ , మాదిగ, కులం పేరుతో దూషించిన కారణంగా ఇటీవల గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.. బాధితుడు శంకర్ కంటే ముందే, సదరు నిందిత వ్యక్తులు ఫిర్యాదు చేయడంతో సింగరేణి దళిత కార్మికుడు కోరే శంకర్ పైనే గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన పోలీషులు అయ్యా సిఐ గారు సదరు వ్యక్తులు కోరే శంకర్ అనే నన్ను అకారణంగా వారు ఇద్దరు బార్యా %ః% బర్త చెప్పుతో కొట్టి కులం పేరుతో తిట్టారు అని వన్ టౌన్ సిఐ కి ఫిర్యాదు ఇచ్చినప్పటికీ స్వీకరించకపోవడంతో బాదితుడు కోరే శంకర్ నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, స్టేట్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ , తెలంగాణ రాష్ట్ర డిజిపికి మంగళవారం, ఫిర్యాదు చేశారు, గురువారం రామగుండం సిపిని కలవడానికి శంకర్ భార్య కోరే సరోజతో, సహా వెళ్లినప్పటికీ, ఏసిపి అందుబాటు లేకపోవడంతో, మనస్థాపానికి గురై ఉన్న వారికి...నిందితుల ప్రోత్బలంతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి పోలీసులు కోరే శంకర్ కి ఫోన్ చేసి శంకర్ నువ్వు వెంటనే వన్ టౌన్ కి నీఆధార్ కార్డు ఫోటో తీసుకొని రమ్మని పదేపదే ఫోన్ చేసి వేదించడంతో కోరే శంకర్ అవమానంతో మనస్తాపానికి గురై పెద్దపెల్లి మండలం రాగినేడు స్వగ్రామ సమీపంలో తన తల్లిదండ్రుల సమాధుల వద్ద ఎయిర్ డ్రై తాగి ఆత్మహత్యాయత్నం ప్రయత్నించాడు, అపస్మారక స్థితిలో ఉన్న కోరే శంకరును గ్రామస్తులు చూసి కుటుంబ సభ్యులకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన అపాస్మారక స్థితిలో ఉన్న శంకరును సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు,తన భర్త ఆత్మహత్యాయత్నానికి కారణం మాటేటి కనకరాజు మాటేటి మౌనిక అంటూ, కోరే శంకర్ భార్య కోరే సరోజన విలపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది,కోరే శంకర్ ఇచ్చిన పిర్యాదు మాటేటి కనకరాజు మాటేది మౌనికపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేసిన స్థానిక వన్ టౌన్ పోలీసులు పట్టించు కోలేక పోవడం కారణంగానే శంకర్ నిండు ప్రాణం గాలిలో కలిసే పరిస్థితి ఏర్పడిందని.. గోదావరిఖని పోలీసులు ఉన్నంత కులాలకు ఒకరకంగా దళిత కులాలకు ఒకరకంగా పోలీసులు వ్యవహరించడం జరుగుతుంది, ఇది సరైన పని విధానం కాదని లిపోలీసులు వెంటనే జోక్యం చేసుకొని కోరే శంకర్ను చెప్పులతో కొట్టి కుల దూషణ చేసిన మాటేటి కనకరాజు మాటేటి మౌనికల దాడి చేసి కుల దూషణ చేసి బండ బూతులు తిట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ చేయాలి... లేనిపక్షంలో




గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అన్ని పార్టీల దళిత సంఘాలతో కలిసి దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామనీ... బహుజన్ సమాజ్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోలన చేయడం జరుగుతుంది అని %దీఞా% పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మారపెల్లి రవికుమార్, రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు మహాంకాళి మహేష్, ఉపాధ్యక్షులు నీలపు గణేష్ సవినయంగా కోరుతూ నిందుతుల పై చట్టపరమైన చర్య తీసుకోని అరెష్టు చేయాలని కోరుతున్నాము...

## ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పనితీరు పట్ల వర్షం వ్యక్తం చేస్తున్నారు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 29 మద్నూర్ మండల కేంద్రం మీదుగా 161వ జాతీయ రహదారి ఉంది. ఈ జాతీయ రహదారి మండల కేంద్రానికి బైపాస్ గా వెళ్ళింది. ఇక మండల కేంద్రానికి వచ్చే ఇరువైపులా రోడ్డు ఏండ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేక గుంతల మాయంగా మారింది. రోడ్డు పట్ల మండల కేంద్ర ప్రజలు, వాహనాదరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మండల కేంద్రానికి ఇరువైపులా జాతీయ రహదారి నుండి డబల్ బీటి రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పని తీరు పై మద్నూర్ మండల కేంద్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల తరబడి గత ప్రభుత్వలయంలో ఈ రోడ్డు అభివృద్ధి చెందకపోవడం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు



అభివృద్ధి పనులు చూస్తుంటే మండల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ఓబిసి కన్వీనర్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 29 కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్ గ్రామంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కన్వినర్ మేదరి రామలింగంను జుక్కల్ నియోజకవర్గం యువ నాయకులు సౌధగర్ అరవింద్ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వెల్గనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని గా పని చేసారని తెలిపారు. ప్రస్తుతం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారని ఈయన సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ కన్వినర్ గా నియమించడం జరిగిందనరు.

## రామాలయం మందిరానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం న్యూస్) డా. పైడి ఎల్లారెడ్డి ప్రముఖ శాస్త్రావేత్త గారిని మర్యాదపూర్వకము కలసి మేడపల్లి గ్రామంలోని శ్రీరామాలయం మందిరం ప్రతిష్టపన అక్టోబర్ లో వుంది కావున మూడు రోజులు పాటు మందిరం పూజలు అన్నధానం కార్యక్రములు వుంటుంది..కాబ్బటి లిమూడు రోజులు పాటు అన్నదానం కార్యక్రమలకు ఆయే ఖర్చులు మొత్తం ఖర్చులకు ఒక్క లక్ష రూపాయలు సహకారం చేయండిని మేడపల్లి గ్రామ స్థానిక తాజా మాజీ సర్పంచ్ మల్లెబోయిన నారాయణ అడగడంతోడా. పైడి ఎల్లారెడ్డి గారు వెంటనే స్పందించి మందిరం అన్నదానం ఖర్చులు మొత్తం పెట్టుకుంటానని చెప్పడం జరిగింది వారితో పాటు గాంధారి సోసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ , మేడపల్లి స్థానిక తాజా మాజీ ఉప సర్పంచ్ జవార్ సింగ్ , మందిరం అధ్యక్షులు రాంరెడ్డి , ఉప అధ్యక్షులు రాజగౌడ్ క్యాషియ్యారు



పి. సాయిలు , జనరల్ సెక్రటరీ మోహన్ మరియు గ్రామ పెద్దలు సాయగౌడ్ నర్సింహాలు శంకర్ వెంకట్రావు పటేల్ మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కాప్రా సర్కిల్ నూతనంగా వచ్చిన డిఈ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29( నిజం న్యూస్) కాప్రా సర్కిల్ లో నూతనంగా నియమితులైన డి ఈ బాల కృష్ణ ఈ ఈ నాగేందర్ కాప్రా సర్కిల్ ఏ ఈ సూరజ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29,( నిజం న్యూస్)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నర్తనం ఆర్ట్స్ గురువర్యులు కుమారి వర్షిణి శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, గజవదన బేదువే,అలరిపు, ఆనంద నర్తన గణపతిమ్, షడాక్షరం, భో శంభో, బ్రహ్మమొక్కటే,మహిషాసుర మర్దిని మొదలైన అంశాలను ప్రణవి, నవ్య, చారులత, సంజీవని,వైభవి, ఆర్య, గౌతమి, మనస్విని, భువనకృతి, అక్షర, ఆజ్ఞ, శ్రీవాణి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఏఎంకెఫీ అండ్ కేక్స్ బేకరీ ని ప్రారంభించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29,( నిజం న్యూస్ ) చిల్కానగర్ డివిజన్లోని బొడ్రాయి పక్కన ఏ ఎం కెఫే అండ్ కేక్స్ బేకరీ ని ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ కాజా భాయ్ లాంటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి దిశగా ప్రయత్నం చేస్తున్నందుకు వారిని అభినందిస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎం బేకరీలో నాణ్యతతో కూడిన పదార్థాలను తయారు చేయాలని దినదినం వారి వ్యాపారం అభివృద్ధి పథంలో సాగాలని ఆ భగవంతుని ఆశీస్సులు వారిపై ఉండాలని కొనియాడారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ, బాణాల నారాయణరెడ్డి, జగన్ మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, రామానుజన్,యాదగిరి, పోచయ్య, ఎండీ



మహమూద్ ,ఎండీ , ఎండీ అనీఫ్ ,ఎండీ గౌస్, మహమ్మద్, బాలేందర్ , నర్సింగ్ నేత కుమార్, శ్యామ్ ,జిల్లాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శ



( నిజం న్యూస్) బుగ్గారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల గంగపూర్ గ్రామంలో పలువురు జగిత్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికత్స పొందుతున్న చెక్కపెల్లి గంగన్న మరియూ ఇటీవలే చికిత్స పొంది ఇంటికి వెళ్లిన గుర్రపు రాజిరెడ్డి మరియూ కట్ట ప్రమీల ను పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లివేముల సుభాష్ వారి వెంట అల్లగట్ల శుభాష్, రెంటం శ్రీధర్, సంతోష్,సురేష్,శ్రీనివాస్, పరశురామ్, శేఖర్,తిరుపతి,లచ్చన్న,ఆశన్న, రాజేందర్, మహేందర్,మల్లేష్, సమీర్, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

## కెకె ను విమర్శించే స్థాయి కేటీఆర్ కే లేదు" కేవలం ఉనికి కోసం ఆరాటం




**- ప్రవీణ్ జె టోనీ:**

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 29, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ:

### అధికారం కోల్పోయిన బాధలో...

కేకే మహేందర్ రెడ్డి గారు మాట్లాడిన మాటలను వక్రీకరించడం బాధాకరం ఉద్యమ నేత కేకే మహేందర్ రెడ్డిపై కేటీఆర్ ముఖ్య అనుచరులు మాట్లాడిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలి, సిరిసిల్లకు పట్టిన దరిద్రం కేటీఆర్ అంటూ మీ నేతపై మండి పడ్డ మీరే ఇప్పుడు ప్రేమలు వలకబోయడం విడ్డూరంగా ఉంది

ఆయన పేరు మీద ఎన్ని రకాలుగా దోపిడీ చేశారో ప్రజలందరకు తెలుసు

### బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసింది మేము కాదు మీరు...

పద్మశాలిలకు రావాల్సిన రూ.250 కోట్ల బకాయిలను విడుదల చేయకుండా ఎన్నికల్లో ఓట్లు దండు కోవాలని చేసింది మీరు, కేటీఆర్ ను కలవడానికి వెళ్తే మిమ్మల్నే హౌలేగాల్లు అని తిట్టాడని మీ నాయకులు చెప్పుకుంది వాస్తవం కాదాబిల్లుల మంజూరు కోసం కేటీఆర్ దగ్గరికి వెళ్తే మమ్మల్ని తిట్టాడని సర్పంచులు బాధపడ్డ విషయం వాస్తవం కాదా, దోచుకున్నది చాలక కేకే మహేందర్ రెడ్డి గారు మాట్లాడిన మాటలను వక్రీకరించి బీఆర్ఎస్ నేతలు బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు, కేకే మహేందర్ రెడ్డి పై అవాకులు చెవాకులు పేలిన ఓ బీఆర్ఎస్ లీడర్ దందాలు, బెదిరింపు నాటకాలు సిరిసిల్లలో అందరికీ తెలుసని వ్యాఖ్యనించారు. ఇసుక పేరు మీద ఎన్ని కోట్లు సంపాదించావో అందరికీ తెలుసు,త్వరలో మీ నాయకుల భూ కబ్జాల బాగోతం బయట పెడుతం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సక్రమంగా రేషన్ షాపులను నడిపిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని, గతంలో మహిళ స్వశక్తి సంఘాలకు కేటాయించిన రేషన్ షాప్ లను మీ నాయకులు కబ్జా చేసింది నిజం కాదా, గత ప్రభుత్వం చేసిన అరాచకాలు, దోపిడీ మళ్ళీ పునరావృతం కాకుండా మా ప్రభుత్వం పారదర్శకంగా రేషన్ డీలర్ల నియామకాలు చేపట్టిందిమరోసారి అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, ఎఎంసి వైస్ చైర్మన్ నెరల్లా నరసింగం గౌడ్, నాయకులు కటకం రాజశేఖర్, గుగ్గిళ్ల శ్రీకాంత్, బైరినేని రాము, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, పరుశురాం, తిరుపతి రెడ్డి, గుగ్గిళ్ల రాములు, అరెపల్లి బాలు, గంగు కొండయ్య, కొత్త రవి, మునిగల రాజు, కిషన్, చందు, నాగరాజు, చిలుక శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగకు ముందే సామాన్యులకు బిగ్ షాక్




షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్యూ హాఫీజ్ పేట్ సెప్టెంబర్29 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పేట్ ప్రేమ్ నగర్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి షేర్ లింగంపల్లి ట్రెజరర్ మహమ్మద్ గౌస్ ఉద్దీన్ మాట్లాడుతూ దసరా పండుగకు ముందే సామాన్యులకు బిగ్ షాక్ పండుగ వేళ ప్రతి ఒక్కరూ నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలనుకునే సమయంలో మార్కెట్లో సరుకుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు షాక్ అవుతున్నారు ఇప్పటికే నూనె ధరలు లీటరుపై 20 నుంచి రూ 40 రూపాయల వరకు పెరిగాయి అల్లం ధర విపరీతంగా పెరిగిపోయింది కిలోరు 160 నుండి రూ 200 రూపాయలు, వెల్లుల్లి రూ 300నుండి రూ 360 రూపాయలు కందిపప్పు కిలోరు 150 నుండి రూ 175రూపాయలు, ఎండుమిర్చి 150 రూపాయలు, ఉల్లి ధర కిలో 60 రూపాయలకు తగ్గడం లేదు మినప్పప్పు రూ 135 కు చేరుకుంది అంతేకాకుండా కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి కిలో రూ 30 నుండి 50 రూపాయల వరకు పెరిగాయి దీంతో సామాన్యులు ఏది కొనుక్కొని తినలేని పరిస్థితుల్లో పడుతున్నారు . కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఎన్నో వాగ్దానాలు చేసింది ఇప్పుడు సామాన్య మధ్యతరగతి పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు, విపరీతంగా పెరిగిపోయిన రేట్లు చూసి సామాన్య ప్రజలు చాలా బాధపడుతున్నారూ కావున కేంద్ర ప్రభుత్వం తక్షణం దీనిపై ఆలోచించి పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్, సయ్యద్ నవాజ్ అలీ, మహమ్మద్ అజార్, జానీ, మహమ్మద్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలిసిన మహేశ్వరం నియోజకవర్గం నాయకులు.



మహేశ్వరం, సెప్టెంబర్ 29 నిజం, న్యూస్ ప్రతినిధి: గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి చైర్మన్ గా నియమితులైన చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారీ లను కర్మాన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ కాశి వైద్యనాథ దేవస్థానం ఫౌండర్ ట్రస్టీలు బేర బాలకిషన్ (బాలన్న ). ఆకుల అరవింద్ కుమార్, గ్రేట్ హైదరాబాద్ రెడ్డి సంఘం అధ్యక్షులు సమ్ రెడ్డి భుజంగ రెడ్డి, చైర్మన్ వైస్ చైర్మన్ ల తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను పట్టు శాలువాలతో పూల బోకె లతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ లోని అన్ని మార్కెట్లను రైతులకు అందుబాటులో తెచ్చే విధంగా సరూర్నగర్ రైతు బజార్, ఎన్టీఆర్ నగర్ వెజిటబుల్ మార్కెట్ లను ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని వారు కోరారు.

## ఆరు మృతుల కుటుంబాలకు 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

**- మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

**- పేదోడి కోసమే పుట్టింది జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్.**



కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్దిక్ సెప్టెంబర్ 29 ( నిజం చెపుతాం ):-కడ్తాల్ మండలం పరిధిలోని ఉన్న గ్రామాలలో కొంతకాలంగా యధావిధిగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు అనేక విధంగా సేవలు అందిస్తున్నామని మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తెలిపారు. ప్రతి పేదోడిని కష్టకాలంలో ఆదుకోవడం కోసమే జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పుట్టిందని ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు పేదోడి కోసం ట్రస్ట్ సేవలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. కడ్తాల్ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ట్రస్టు ద్వారా ఒక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆరు కుటుంబాలకు 30000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. 1. కడ్తాల్ గ్రామానికి చెందిన సిలివేరు జంగమ్మ 2. సాలార్పూర్ గ్రామానికి చెందిన కావలి చెన్నమ్మ, కర్రే శివమ్మ, మాస్ట సాయిలు 3. చల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వంపుగూడ గ్రామానికి చెందిన పోతుగంటి భీమయ్య, గొర్ల కిష్టయ్యల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ ఎంపీటీసీలు ప్రియా, రమే సాయిలు,మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్, కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ,గ్రామ రైతు సమితి సభ్యులు మంగళపల్లి నరసింహ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు పంతు నాయక్, బాబా,చందు, వెంకటేష్,జైపాల్, గోపాల్,నరేష్, ప్రకాష్, కృష్ణయ్య, మాధవులు, కర్ణాకర్, రాజు కుమార్,రాజేందర్,శ్రీధర్, అర్జున్, రమేష్, సాయిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయకార్మికుల బతుకులకు అసలైన భద్రత భూమి

**- కలకొండ కాంతయ్య**




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29వ్యవసాయ కార్మికుల బతుకు భద్రత కల్పించేది వ్యవసాయ భూమి అని, రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని వ్యవసాయ కార్మికులకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి కార్యాలయంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కలకొండ కాంతయ్య పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు బతుకు భద్రత నిచ్చే భూమి ఇవ్వకుండా, ఇండ్లు ఇండ్ల స్థలాలు పింఛన్లు వంటి సంక్షేమ పథకాలతో పాలన ఎంతకాలం సాగిస్తారని ప్రశ్నించారు.రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడచినా దేశంలో ఇంకా 50 శాతం వ్యవసాయ కార్మికులు ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తున్నాయన్నారు. వాళ్ల భవిష్యత్తు కోసం నిర్దిష్ట చర్యలు చేపట్టకపోవటమే కారణమన్నారు. వ్యవసాయ కార్మికులకు గ్రామాల్లో గిట్టుబాటు కూలి అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఏటా రూ.12000 ఇస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. రోజు కూలి చేసుకునే ఉపాధి హామీ కూలీలకు ఇంకా నెలరోజుల వేతనం ఇంకా పెండింగ్ ఉందన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఆర్గారంటీలను అరకొరగా అమలు చేస్తోందని విమర్శించారు. పేదలకు వ్యవసాయ భూమే గ్యారెంటీ అని దాన్ని అమలు చేయాలని కోరారు. హామీ ఇచ్చిన మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి, రైతుబంధు తదితర పథకాలు అమలు చేయకపోవడం వల్లే కేసీఆర్ను ప్రజలు ఓడించాలని కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని గుర్తించాలన్నారు. వ్యవసాయ కార్మికులు గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకొని హక్కుల కోసం పోరాడాలి అన్నారు రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా 28 జిల్లాలో జిల్లా కమిటీలు,వందలాది మండల కమిటీలు ఉన్నాయన్నారు. రాష్ట్రం నుంచి నాలుగు లక్షల సభ్యత్వం చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మూడో మహాసభలు, వనపర్తి జిల్లా మహాసభ త్వరలో జరుగుతుందన్నారు.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె. చంద్రయ్య, అబ్రహం, నాయకులు శ్రీరామ్, రమేష్, గోపాలకృష్ణ, చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం ప్రైవేటు టీచర్స్ విభాగం ఆధ్వర్యంలో టీచర్ల ఆత్మీయ సమ్మేళనం



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 హైదరాబాద్ దిల్ సుక్ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో ప్రైవేట్ టీచర్ల ఆత్మీయ సమ్మేళనం ఉపాధ్యాయ దినోత్సవానీ పురస్కరించుకొని ఉత్తమ టీచర్ల అవార్డు ప్రధాన కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎమ్మెల్సీ సురభి వాణి దేవి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ మాజీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, ఎం బి సి సంచార జాతర రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ , ప్రైవేట్ టీచర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తిక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణి దేవి మాట్లాడుతూ ప్రైవేటు టీచర్ల హక్కుల కోసం సంక్షేమం కోసం అండగా ఉంటామని ఆశాభావం వ్యక్తపరిచారు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రైవేటు టీచర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఉప్పల శ్రీనివాస్ గుప్తా హామీ ఇచ్చారు .సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు మాట్లాడుతూ ప్రైవేటు టీచర్లు శ్రమ దోపిడికి గురవుతున్నారని అందరూ ఐక్యంగా ఉండి హక్కుల సాధనలో కలిసి రావాలని ప్రైవేట్ టీచర్ల అభివృద్ధి కోసం కేంద్ర సంఘం మొత్తం తోడుగా ఉంటుందని రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడిగా కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు టీచర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్ మాట్లాడుతూ టీచర్లు తమ హక్కుల కోసం సంక్షేమం కోసం మనకు రావాల్సిన వాటర్ కోసం సంఘం లో చేరాలని మన అభివృద్ధికి మనమే పాటు పాడాలని పిలుపునిచ్చారు. తర్వాత వివిధ ప్రవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు మరియు అన్ని విభాగాల టీచర్లకు అవార్డులు ఇస్తూ సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రైవేటు టీచర్ల తో పాటు వ్యాయమా ఉపాధ్యాయుల కమిటీ సభ్యులు ,కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో గుర్తు తెలియని వ్యక్తి మృతి..



నిజం న్యూస్ షాద్నగర్ .రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ టోల్ ప్లాజా వద్ద తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి ఎవరు అనేది వివరాలు ఇంకా తెలియ రాలేదు..

## ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న మహా పాదయాత్ర...

**- త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన వినయకుమార్ పుట్ట...**



శేరిలింగంపల్లి,సెప్టెంబర్29(నిజం చెపుతాం ):- త్రివేణి విద్యా సంస్థల చైర్మన్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి 2004 ఏడాది నుండి ప్రతీ లీపు సంవత్సరం (నాలుగేళ్లకు ఒకసారి) భద్రాచల రామయ్య సన్నిది నుంచి తిరుమల శ్రీవారి సన్నిదికి పాదయాత్ర సాగిస్తున్నారు.ఈ క్రమంలోనే 18/09/24 పౌర్ణమి నాడు 7వ సారి మహా పాదయాత్ర ప్రారంభించి నేడు ఒంగోలు సమీపంలోని వారి స్వగ్రామమైన దొడ్డవరానికి చేరుకున్నారు.ఈ క్రమంలో శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ యోగ శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్ త్రివేణి సిబ్బందితో కలసి వారి అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరిని సత్కరించి,అభినందనలు తెలిపారు. వారి యోగక్షేమాలు తెలుసుకోని, తిరుమల వరకు వారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వీరేంద్ర చౌదరి యాత్రా బృందంతో కలసి 7 వేల అడుగులు పాదయాత్ర చేశారు. శ్రీవారి కటాక్షంతోనే మాహా పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యామని,ఈ అవకాశం కల్పించిన త్రివేణి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీధర్ గౌడ్,త్రివేణీ సీఆర్ఓలు సాయి నర్సింహా రావు,వెంకట్రావు,ఏసీఆర్ఓలు నరేష్,సతీష్, ఇంచార్జీలు రామకృష్ణ,కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను మర్యాద పూర్వకంగా కలసిన జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్

(నిజం న్యూస్ ,షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బస్వ%శీ%, నేతలు చెంది తిరుపతి రెడ్డి, ఈశ్వర్ రాజు, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పితృవియోగం

**- పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



(షాద్నగర్ నిజం న్యూస్ )రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి స్వర్గస్తులైనందున షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాళులు అర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నిర్మాణ దశలో నిలిసిన పోలీస్ స్టేషన్ లకు నిధులు కోరిన పినపాక శాసన సభ్యులు



పినపాక సెప్టెంబర్ 29(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక అసంపూర్ణంగా నిర్మాణ దశలో నిలిచిన మణుగూరు, పినపాక ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ కు నిధులు మంజూరు చెయ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించిన ముఖ్యమంత్రి రేవంతరెడ్డి కోటి యాభై లక్షలు మంజూరు చేసినట్లు గాను తెలియనైనది

## అస్తమించిన సాహిత్య శిఖరం డాక్టర్ బోయి విజయభారతి

**- ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ బోయి విజయభారతి మృతి సమాజానికి తీరనిలోటు.**

**- దళిత స్త్రీ శక్తి కన్వీనర్ గెడ్డం ఝాన్సీ.**





మహేశ్వరం, సెప్టెంబర్ 29 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలుగు అకాడమీ పూర్వపు డైరెక్టర్ బోయి విజయభారతి అస్తమయం సమాజానికి తీరనిలోటని దళిత స్త్రీ శక్తి కన్వీనర్ గెడ్డం ఝాన్సీ అన్నారు. తెలుగు నేలపై బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని, మహాత్మ పూలే సంస్కరణ ఉద్యమాలను తన రచనల ద్వారా ప్రచారం చేశారని ఆమె గుర్తుచేశారు. బోధిసత్వ అంబేద్కర్, మహాత్మ పూలే జీవిత చరిత్రలను రాసి సమాజానికి స్ఫూర్తిని నింపిన మహనీయురాలని ఆయన పేర్కొన్నారు. దళిత బహుజన వర్గాలకు నిరంతరం నిఘంటువులా పనిచేసిన వాళ్లలో ప్రథమురాలిగా బోయి విజయభారతి నిలుస్తుందని అన్నారు. 1967 లోనే ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలుగు శాఖలో పీహెచ్ డి పట్టా పొందిన రెండో మహిళగా చరిత్ర సృష్టించారని ఆమె వివరించారు. నిజామాబాద్ గిరీరాజా కాలేజీలో తెలుగు శాఖ అధ్యక్షురాలిగా సుమారు దశాబ్దం పైగానే ఆమె విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని గుర్తు చేశారు. బహుజన సాహిత్యంలో పరిశోధన ఒకవైపు, మరోవైపు అస్పృశ్యత, కులవివక్షతలపై విమర్శనాత్మకంగా తను రచనలు రచించారని ఆమె అన్నారు. ఆమె కలం ద్వారా అంధకారంలో ఉన్న సమాజాన్ని వెలుగుల వైపు నడిపించిన చరిత్ర విజయభారతికే సొంతమని ఆమె కొనియాడారు. దళిత బహుజన హక్కుల కోసం పోరాడిన నేత దివంగత బొజ్జా తారకం జీవిత సహచరిణిగా సమాజం పట్ల నిబద్ధత, అంకితభవంతో సాగిన ఆమె జీవిత చరిత్ర నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. తన 84 ఏళ్ల వయసులోనూ సాహిత్యం మీద ఉన్న మక్కువతో నా ఆత్మ కథ అనే పేరుతో పుస్తకాన్ని తీసుకువచ్చే క్రమంలో విజయ భారతి మరణించడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుడిగా పని చేసిన కవి బోయి భీమన్న కూతురుగా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతి సంపాదించారని అన్నారు. ఆమె భౌతికంగా మన మధ్య లేకున్నా ఆమె సాహిత్యం, ఆలోచన విధానం సమాజానికి నిత్యం తోడుండి సామాజిక, ఆత్మగౌరవ ఉద్యమాలకు దిక్సూచిలా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. తన కొడుకు రాహుల్ బొజ్జా సీనియర్ ఐఏఎస్ గా, కుమార్తె ఉస్మానియా మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఆమె మరణం దళిత బహుజన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ ప్రముఖ గాయకుడు గోరేటి వెంకన్న, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, సీనియర్ జర్నలిస్టు బండారు రాజు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన ల్కార్యదర్శి దుర్గం ల్భాస్కర్, డాక్టర్ దయ అరుణ, ప్రముఖ బుద్ధిష్ట్ గనుమల జ్ఞానేశ్వర్, పలువురు ఐఏఎస్ ఆఫీసర్లు, దళిత సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు



రామగుండం సెప్టెంబర్ 29, నిజం న్యూస్. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న ఎస్ డి ఎఫ్ నిధులతో ప్రతి డివిజన్ కి,అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.దీని లో భాగంగా 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేసి ఈ రోజు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్ అద్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అద్యక్షుడు బొంతల రాజేష్ అన్న,7వ డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.బొంతల రాజేష్ అన్న మాట్లాడుతూ...రానున్న రోజుల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న సహకారం తో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి లో ముందుంటుంది. గోదావరిఖనికి గుండెకాయ అయినా లక్ష్మీ నగర్ ని సుందరీకంగా మరియు రోడ్డు వెడల్పు అండర్ గ్రౌండ్ వైరింగ్ తో పాటు, గోదావరిఖని ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. 1800 మెగావాట్ల పవర్ ప్లాంట్ తెచ్చిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ అన్న దక్కుతుంది. స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని సింగరేణిలో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ విధులు చేస్తున్న వారిని పంపించి,స్థానిక యువతకే 80% ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని,ఎమ్మెల్యే పట్టు పట్టి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాలు మౌనిక రాజు,అరిఫ్,కొదటి వినోద్,అజయ్,అక్బర్,కళ్యాణ్,ఓదెలు కాలనీవాసులు ఆర్కెటి శంకర్, దశరథ,నరేష్,విమల , నంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**- వైద్య ,శిబిరానికి 325 మంది వృద్ధులు,మహిళలు హాజరు**

**- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాగిన వైద్య శిబిరం..**

**- జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరానికి విశేష స్పందన...**



మంగపేట సెప్టెంబర్ 29 (నిజం న్యూస్)నిరుపేదల బతుకుల్లో మార్పులు తీసుకురావడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ , నిరంతరం జనంతోనే ఉంటూ జనం మధ్యలో తిరుగుతూ జనం సమస్యలు తెలుసుకుంటూ జనమే ఊపిరిగా బతుకుతూ వారి సంక్షేమం అభివృద్ధి కోసం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భూక్య జంపన్న నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు . ఈ క్రమంలో జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా కంటి వైద్య శిబిరానికి జిల్లా వ్యాప్తంగా అశేష జనవాహిని తరలివచ్చింది. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డు సమీపంలో ఉన్న జంపన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారు. దీనికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వైద్య శిబిరానికి హాజరయ్యారు. డాక్టర్ ప్రణయ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్య శిబిరానికి 325 మంది హాజరు.ఆదివారం జంపన్న చారిటబుల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య కంటి శిబిరానికి జిల్లా వ్యాప్తంగా 352 మంది వృద్ధులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ క్రమంలో డాక్టర్ల బృందం ఉదయం నుంచి వచ్చినటువంటి ప్రతి వ్యక్తికి బిపి, షుగర్ , కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే 325 మంది వ్యక్తులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి 70 మందికి ఆపరేషన్ నిమిత్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా హైదరాబాదుకు తరలించి చికిత్స అందించనున్నారు. వారితోపాటు మిగిలినటువంటి 255 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉన్నటువంటి సమస్యను గుర్తించి తగిన మందులను అందించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ కంటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కంటి వైద్య శిబిరానికి అంత పెద్ద మొత్తంలో హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ల బృందం ప్రతి ఒక్కరిని పరిశీలించి వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి తగిన విధంగా మందులను అందించారని తెలిపారు. చాలామంది క్యాంపు రాలేకపోయారని త్వరలోనే మరొక మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని భుక్య జంపన్న తెలిపారు.కార్యక్రమంలో గుండారపు రాజు, అన్నారపు నాగర్జున, బాదావత్ రాజ్ కుమార్,కొడపాక మహేందర్,నాజర్, విక్రమ్, శ్రీనివాస్, సాగర్,నేరెళ్ళ శ్రీకాంత్ తో పాటు ట్రస్ట్ సభ్యులు 50 మంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలిచి కష్ట సుకల్లో తోడున్న పెద్దన్న మన కుమారన్న



**- జననేత ను స్మరించుకుంటూ నివాళ్లు అర్పించి అభిమాన నాయకుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..**

మంగపేట, సెప్టెంబర్, 29 (నిజం న్యూస్) మండల కేంద్రం లోని వైస్సార్ సెంటర్ నందు మంగపేట మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియతమా నాయకులు జననేత బడుగు బలహీన వర్గాలకు పెద్దన్న లాగా అండగా నిలిచి అన్న అంటే హక్కున చేర్చుకున్న మన ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు దివంగత నేత స్వర్గీయ శ్రీ నల్లెల కుమారస్వామి 64 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రం లోని ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ప్రభుత్వ పాఠశాల లో వృద్ధాశ్రయం లో ఫ్రూట్స్, బ్రేడ్స్ ప్యాకెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో.జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

# వీర్లపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం





రామగుండం సెప్టెంబర్ 29, నిజం న్యూస్. మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్? డాగ్స్?ను కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగించారు. ఆదివారం రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వీర్లపల్లి గ్రామంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ,అదేశాల మేరకు,గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ పర్యవేక్షణలో రామగుండం గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో..కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామం లో ఇండ్లల లో తనిఖీలు నిర్వహించి గ్రామస్తులతో సిఐ మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ.... ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని,గ్రామంలో కొత్త వ్యక్తులు,నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి,మద్యం,డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.గ్రామం లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొనిరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసెజ్,వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండాలని,డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామం లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ.కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు,లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ.. మరియు షీ టీమ్, డయల్ 100 గురించి అవగాహన కల్పించడ%శీ% జరిగింది.యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది.ఈ క్రమంలో మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్? ?(మత్తు పదార్థాలను గుర్తించుటకు శిక్షణ పొందిన) డాగ్స్ ను కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, గోదావరిఖని 2 టౌన్ 2 ఇన్స్పెక్టర్ లింగమూర్తి, గోదావరిఖని 2 టౌన్ ఎస్ఐ లు వెంకటేశ్వర్,ఫరీద్, అహ్మదుల్లా,కమాన్ పూర్ ఎస్సై ప్రసాద్,గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ లు శ్రీనివాస్,భూమేష్ మరియు గోదావరిఖని టూ టౌన్,గోదావరిఖని వన్ టౌన్,కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు హాజరైనారు.

# గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ చేయటమే ముఖ్య ఉద్దేశం



రామగుండం సెప్టెంబర్ 29,నిజం న్యూస్. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ చేయటమే ముఖ్య ఉద్దేశంతో గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్ :పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.ప్రజలకు మీ రక్షణ,భద్రత గురించి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోలీస్ మీకోసం ఉంటుందనే నమ్మకం,భరోసా కల్పిస్తూ,అసాంఘిక శక్తులను కట్టడి చేయడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రజలతో మమేకమైతు సమస్యల పరిష్కారం కోసం ఈ గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, రూపొందించడం జరిగింది.దానిలో భాగంగా ఈరోజు పెద్దపల్లి జోన్ గోదావరిఖని 2 పోలీస్ స్టేషన్ పరిధిలోని కే.కే.నగర్ లో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి గోదావరిఖని 2 టౌన్ సిఐ ప్రసాదరావు హాజరై ప్రజలతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికే కాలనీల్లో ఈ పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ప్రజలకు పోలీసులు దగ్గర కావడానికి పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుంది.కాలని లలో పోలీస్ నైట్ హాల్ట్ వల్ల ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి.కాలని లోని సమస్యలను తెలుసుకుని ఇతర శాఖలకు సిఫారసు చేసే అవకాశం, శాంతియుత వాతావరణం కల్పించడంతో పాటు,పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయవచ్చు అన్నారు. గతంలో ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు,లా అండ్ ఆర్డర్ సమస్యలు,ఇతర సమస్యలు తెలుసుకోవడం జరిగింది.కాలని ల్లో ప్రజలు అందరు ప్రశాంతంగా మెలగాలన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా స్నేహ భావం తో ఉండాలని కోరారు.ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.యువత చెడు వ్యసనాలకు బానిసై వారి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని, ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్ళి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు తెలిపారు.యువతను ఉద్దేశిస్తూ గంజాయి, మద్యం,పేకాట ఇతర అసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి యువత తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు.గంజాయి రవాణా,గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేక చర్యలకు అడ్డుకట్ట వేయడానికి కాలనీ వాసులు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా యవత అసాంఘిక కార్యకలాపాలపైపు పెడదారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు,కాలని ల్లో సిసి కెమెరాల ఏర్పాట్ల ఆవశ్యకత వివరించారు. అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై వారిపై ప్రత్యేక నిఘా పెట్టడంతోపాటు, స్థానికేతరులపై నిఘా ఉంచడం జరుగుతుంది.కాలని ల్లోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ కి సమాచారం సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.కాలనిలో అనుమానితులకు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని 2 టౌన్ సిఐ ప్రసాదరావు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు రామావత్ జగన్ లాల్



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,29:ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ డైరెక్టర్ మాలోతు నెహ్రు నాయక్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి చాలువతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు రామావత్ జగన్ లాల్, మానుకోట మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రు నాయక్,టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్,కార్యదర్శి చందు నాయక్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. శ్రీనివాస్ నాయక్,నేనావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శ సురేష్ నాయక్ తదితరులు కలిసి నెహ్రూ నాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## నిఘా నిడలో ఏటూర్ నాగారం 33సీసీ కెమెరాలు ఏర్పాటు





ఏటూరు నాగారం సెప్టెంబర్29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరు నాగారం మండల కేంద్ర%శీ% తొ పాటు మండలంలోని ఆయా గ్రామలు ప్రధాన కూడలిలో పోలీస్ నిఘా వ్యవస్థను పటిష్టం చేయడానికి 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ లతో సమానం.నేరాలు నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి.. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనలతో మండలంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సైతం. సరిహద్దు ప్రాంతాలలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజారక్షణ ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తూ నేరాలను నియంత్రించడం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉండి పనిచేయడం జరుగుతుంది.గ్రామాలలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని 100 డయల్ చేయాలని తెలిపారు. యువత క్షణకావేశాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటై తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ప్రతి కదలికలను నిఘ నేత్రం తొ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

## మానవత్వం చాటుకున్న గంగరబోయినా రఘు



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,29: కురవి మండలం గుంద్రాతిమడుగు (విలేజ్)లో గత కొద్దిరోజుల క్రితం ఏర్పుల అంజయ్య కుమారుడు నరేష్ కుటుంబ కలహాలతో ఇటీవల వంటిపై పెట్రోల్ పోసుకొని పరిస్తితి క్షీణించి మరణించాడు.,పెద కుటుంబం కావడంతో ఇంట్లో కనీస అవసరాలు తీర్చే ఇంటికి పెద్ద దిక్కుగా ఉండే నరేష్ మృతితో కుటుంబం రోడ్డున పడ్డారు,విషయం తెలుసుకున్న కురవి కి చెందిన యువకుడు ఇన్నాగ్రాం రఘు తన నిండు మనసుతో దాతలు కురవి గ్రామానికి బాధే రాజేష్ ఒక నెలకు సరిపడ మరియు మరో దాత వరంగల్ కి చెందిన పుల్ సింగ్ వీరు ఇద్దరు స్పందించి వారికి కావాల్సిన కనీస అవసరాల నిమిత్తం రెండు నెలలకు సరిపడ 50కేజీల బియ్యం,కూరగాయలు,నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.ఆపద సమయంలో మా స్వగృహానికి వచ్చి మమ్మల్ని ఆదుకున్న రఘుకి ధన్యవాదాలు తెలిపారు.మృతుని భార్య జేరినా కుమారుడు సాధిక్ కుమార్తె యశ్వంతి మరియు కుటుంబ సభ్యులు,ఈ కార్యక్రమంలో బండారి శరత్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే దొంతి



చెన్నారావు పేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 29(నిజం న్యూస్ ) నర్సంపేట మండలం నాగూర్లపల్లె గ్రామానికి చెందిన బట్టు కిషన్-బాలకృష్ణ గార్ల తల్లి కీ,,శే,,బట్టు సుమిత్ర ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారుఈ కార్యక్రమం లో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎం పి. డి. ఓ. లు, ఎం.పి. ఓ.లు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## ఘనంగా గ్రామ దేవత ఉత్సవాలు

### - అమ్మవారికి శాంతి పూజలు.
### - ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి ఏటూరు నాగారం ఎస్సై ఎస్కే తాజుద్దీన్.



ఏటూరు నాగారం సెప్టెంబర్29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మండల కేంద్రంలోని రామాలయంలో వీధిలో గ్రామ దేవత ముత్యాలమ్మ ఉత్సవాలను ఆదివారం గ్రామ ప్రజలుఘనంగాజరుపుకున్నారు.గ్రామ దేవత ఉత్సవ కార్యక్రమాలకు స్థానిక ఎస్సై ఎస్కే తాజుద్దీన్ హాజరై అమ్మవారికి పాలాభిషేకం. నేయాభిషేకం. దీపారాధన శాంతి పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారికి చీర జాకెట్ మంగళసూత్రాలను అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అమ్మవార్ల ఆశీస్సులు గ్రామంలో ప్రజలందరికీ ఉండాలని అన్నారు.కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఒకే కుటుంబంల ఐక్యతగా ఉండాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించి గుడికి రేకులు కలర్స్ విరాళంగా అందించిన ఎస్సై కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు కే రతన్ కుమార్ కొండాయి రమేష్, దుర్గం శ్రావణ్, భోగం నాగేష్, దుర్గం దుర్గారావు, చిన్న భోగు కన్నేశ్వరరావు, సునర్ కానీ శ్రీను కొండ, గొర్ల దుర్గయ్య, జాడి పిచ్చి, దుర్గం రాజేశ్వరి, దుర్గం దేవి, కొండాయి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 29 (నిజం చెబుతాం) గూడూరు మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పట్టణ కేంద్రాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా సభ్యత్వ ప్రముఖ చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయినా బిజెపిలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రూపొందించాలని ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపిని ఆహ్వానిస్తున్నారని ముఖ్యంగా యువత ముద్దొస్తుగా ఆన్లైన్లో సభ్యత్వం చేసుకున్నారని.. అన్నారు మానుకోట జిల్లాలో 50వేల సభ్యత్వం లక్ష్యంగా గ్రామ గ్రామాన, ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తిని కలిసి బిజెపిలోకి ఆహ్వానిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారం లోకి వస్తుందని 9 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. తెలంగాణలో కూడా ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అందుకే అన్ని వర్గాల ప్రజలందరూ పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్, చెరుకూరి శ్రీశైలం, దోసపాటి శ్రీనివాస్, శ్రీనివాస చారి, చారి,గడ్డం శ్రీను, పూజారి వెంకన్న,జంపయ్య, రాజు, నారాయణ, పైలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి కమ్యూనిజమే ప్రత్యామ్నాయం



గార్ల సెప్టెంబర్ 29, నిజం న్యూస్:- దేశాభివృద్ధికి కమ్యూనిజమే ప్రత్యామ్నాయం అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, అన్నారు. మండల కేంద్రం లోని కాగితం వెంకటి నగర్, అక్కి సైదులు ప్రాంగణంలో కందునూరి ఈశ్వర్ లింగం, చింత మౌనిక, అధ్యక్షతన ఆదివారం జరిగిన సిపిఎం పార్టీ పురుషుల, మహిళ శాఖ ల మహాసభలో శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సమస్యల పై, పాలక వర్గాలు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ముందుగా పార్టీ జెండాను సినియర్ నాయకురాలు కందునూరి అనంతలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి, బుద్దాదేవ్ భట్టాచార్య ల చిత్ర పటాలకు పూల మాల లతో ఘనంగా నివాళులు అర్పించారు. అట్టహాసంగా ప్రారంభమైన ఈ మహాసభలో గార్ల మండల కార్యదర్శి కె, శ్రీని వాస్, జిల్లా నాయకులు కందునూరి కవిత, భూక్య హరి, మండల నాయకులు వి.పి వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి,మౌనిక,ఎల్లయ్య,శాఖ కార్యదర్శులు అలవాల రామకృష్ణ, తాళ్లపల్లి రమా, సభ్యులు బాజీ,వీరభద్రం, శంకర్, నాగరాజు, కె.ఎల్లయ్య, లక్ష్మీ,సుజాత, నాగమణి,కె.మహేశ్వరావు లు పాల్గొన్నారు, అనంతరం ఆలవాల రామకృష్ణ మరియు తాళ్లపల్లి రమ లను నూతన కార్యదర్శులుగా ఎక గ్రివంగా ఎన్నుకున్నారు.

## గుడుంబా పట్టివేత



వాజేడు ప్రతినిధి నిజం న్యూస్ సెప్టెంబర్ 29ఆదివారం ఉదయం 163 జాతీయ వాహదారిపై పెద్దగోల్లగూడెం శివారులో కోయవీరాపురం రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు కారం లక్ష్మిరామ్ గుమ్మడిదొడ్డి,మాద నాగేశ్వర్ రావు చెరుకూరు ఒక హొండా బైక్ మీద వెళ్లుచు పోలీస్ వారిని చూసి పారిపోయే క్రమంలో వారిని పట్టుకోగా వారి ఇద్దరి దగ్గర ఒక సంచిలో 120 లీటర్ల గుడుంబావాటి విలువ 48 వేల రూపాయలు ఉంటుంది.తార్లగూడెం నుండి వస్తు%శీ%డగా పట్టుకొని వస్తుండగా పట్టుకొని పంచుల సమక్షంలో గుడుంబా,వాహనాన్ని సీజ్ చేసి వాజేడు పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి వారిపై ఇద్దరు వ్యక్తులు, బైక్ పైన కేసు నమోదు చేయడం జరిగింది అని వాజేడు ఎస్సై రుద్రరావు హరీష్ తెలిపారు.

# మానుకోటలో.... మండిపోతున్న మటన్ ధరలు



- రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని మటన్ ధరలు మహబూబాబాద్ పట్టణంలో ఎందుకు పెరుగుతున్నవి.
- కిలో మటన్ ధర 900 వందల నుండి వేయి రూపాయలు మహబూబాబాద్ లోని మటన్ విక్రయదారులువినియోగదారులకు అమ్ముతున్నారు.
- బలహీనంగా ఉన్న, రోగాలు వచ్చిన, వయసు మళ్లిన, మేకపోతులే కానీ, పొట్టేళ్లే కానీ కోసి వినియోగదారులకు అమ్మటంలో మానుకోట మటన్ విక్రయదారులకు వెన్నుతో పెట్టిన విద్య.
- ఇక హిందువుల పండుగ లే కానీ, ముస్లింల పండుగలే కానీ, క్రిస్టియన్ పండుగ లే కానీ వచ్చాయంటే మానుకోట పట్టణ మటన్ విక్రయదారుల పంట పండినట్లే.
- కిలో మటనే కానీ, కిలో కోడి కానీ వారి ఇష్టం వచ్చిన ధరలు నిర్ణయించి అమ్ముతుంటారు.
- మేకల గొర్రెల పెంపకం దారులు వీటి ధరలు తగ్గించి అమ్మిన కానీ, మటన్ విక్రయదారులు ,మటన్ వినియోగదారులకు వారు నిర్ణయించిన ధరలకే అమ్ముతారు.
- ఏ రోజైనా పట్టణ మున్సిపాలిటీ ఈ మటన్ విక్రయదారులపై నజర్ పెట్టిందా? వీరి అజమాయిసీలో పట్టణ మటన్ విక్రయదారులు ఉన్నారా? ఒకవేళ వీళ్ళ అజమాయిసీలో ఉంటే మటన్ వినియోగదారులకు ఎక్కడలేని ధరలకు ఎందుకు అమ్ముతున్నారు?
- మటన్ వినియోగదారులు కోసే ప్రతి పొట్టేలుకు, మేకలకు మున్సిపాలిటీకి సంబంధించిన అధికారులకు చూయించి వారి అనుమతి తీసుకుంటున్నారా?
-ప్రభుత్వ నాంస్ ప్రకారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేకంగా ఒక పశువుల డాక్టర్ ను నియమించి అతను పరీక్షించిన తదుపరి మేకలనే కానీ గొర్రె కానీ మటన్ కోసి వినియోగదారులకు అమ్మాలి.
-మరి ఈ పద్ధతి మానుకోట లో ఉందా? ఉంటే పశువుల డాక్టర్ అనుమతి తోటే గొర్రెలనే కానీ మేకలనే కానీ మటన్ వినియోగదారులు కోస్తున్నారా?
- పట్టణ మున్సిపాలిటీలో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉన్నాడా? లేడా? ఉంటే అతను ఈ విషయాలపై దృష్టిని సారిస్తున్నాడా? లేదా నిద్రపోతున్నాడా?
- పట్టణ మున్సిపల్ కమిషనర్ గారు మీరైనా ఈ ప్రశ్నలకు, ప్రజలకు జవాబు చెప్పండి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలో మటన్ విక్రయగా దారులు తమ ఇష్టానుసారంగా మటన్ రేట్లు పెంచుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని మటన్ ధరలు మహబూబాబాద్ పట్టణంలో ఉన్నాయి. కిలో మటన్ తొమ్మిది వందల నుండి మొదలుకొని వేయి రూపాయల వరకు అమ్ముతున్నారు. ఇక వివిధ మతాలకు సంబంధించిన పండుగలు, వచ్చాయంటే ఉదాహరణకు దసరా, దీపావళి, గ్రామదేవతలైన ముత్యాలమ్మ పండుగలకు, ముస్లింలకు సంబంధించిన రంజాన్ కానీ, బక్రీద్ కానీ, క్రిస్టియన్స్ పండుగలు క్రిస్మస్ పండుగ అయిన, గుడ్ ఫ్రైడే లాంటి పండుగలు వచ్చినప్పుడు వీరు నిర్ణయించిన ధరలకే మటనే కానీ, కోళ్లే కానీ వినియోగదారులు తప్పనిసరి కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వీటిని నియంత్రించే ఫుడ్ ఇన్స్పెక్టర్ జిల్లాలో లేకపోవడం సరియైన సమయంలో తనిఖీలు చేయకపోవడం వలన వీరు ఆడింది ఆట, పాడింది పాటగా నడుస్తుంది. జిల్లాలోని పది కిలోమీటర్ల దూరంలో ఉన్న బయ్యారం మండలంలో కిలో మటన్ 600 నుండి 650 రూపాయల మటుకు లభిస్తుంది. ఈ మటన్ ధరలపై అధికారుల నియంత్రణ లేకపోవడం వలన మటన్ విక్రయదారులు తమ ఇష్టం వచ్చినట్లు ధరలను పెంచి విక్రయ దారులకు అమ్ముతున్నారు. గొర్లు, మేకలు రోగాలు వచ్చినప్పుడు బలహీనంగా ఉన్నవి, ముసలి వాటిని, ఒక గంట వ్యవధిలో చనిపోతావి అన్న వాటిని కూడా కోసివినియోగదారులకు అమ్మటంలో మానుకోట మటన్ విక్రయదారులు సిద్ధహస్తులు. ప్రభుత్వ నాంస్ ప్రకారం వీటికి సంబంధించి జిల్లాలో పశువుల డాక్టర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తప్పనిసరిగా ఉండాలి. అలాంటిది పశువుల డాక్టర్ లేదు ,ఫుడ్ ఇన్స్పెక్టర్ లేదు, మరి మటన్ విక్రయదారులు ఆగుతారా,? వారు నిర్ణయించిన ధరలకే మటన్ వినియోగదారులకు అమ్ముతారు అనడంలో అతిశయోక్తి కాదు. ప్రస్తుత తరుణంలో సామాన్యు డు సైతం కిలో మటన్ కొనలేని పరిస్థితుల్లో ఉన్నాడనటంలో "నిజం" ఉంది. అసలు మటన్ ధరలు నిర్ణయించే అధికారం పట్టణ మున్సిపాలిటీకే గాని, ఇంకా ఏ అధికారులకైనా ఉంటుందా? ఉండదా? ఒకవేళ ఉంటే ఆ అధికారులు ఎందుకు తనిఖీలు చేయడం లేదు. జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ మహబూబాబాద్ జిల్లాలో ఎందుకు ఉండటం లేదు? జిల్లాలో ఎన్నో వ్యవస్థలు నడుస్తున్నాయి. కూరగాయల మార్కెట్లు ఒకవైపు, కిరాణా షాపులు మరోవైపు, కంట్రోల్ షాపులు మరోవైపు, హొటల్లు మరోవైపు, సమోసా హొటల్లు, మిర్చి బజ్జి హొటల్లు సమాజంలో ఇన్ని వ్యవస్థలు నడుస్తున్నప్పుడు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ జిల్లాలో ఉండకపోవటం పట్టణంలోని వినియోగదారులు పెద్ద మొత్తంలో వివిధ వ్యవస్థల వల్ల నష్టపోవడం జరుగుతుందన్నది వాస్తవం కాదా? అయ్యా మున్సిపల్ చైర్మన్ గారు వీటన్నిటిపై కొద్దిసేపైనా నజరు వేయండి సార్. ముఖ్యంగా మటన్ వెక్రయదారులు వినియోగదారులకు ఆరోగ్యకరమైన మటన్ లభించే విధంగా ధరలను అదుపులో పెట్టే విధంగా మీ అధికారాలను వినియోగించండి. పట్టణ ప్రజలకు మేలు చేయండి. "మటన్ వినియోగదారులారా! మానుకోట పట్టణంలో సామాన్యుడు ఒక కిలో మటన్ కొనే పరిస్థితిలో ఉన్నాడా మీరే ఆలోచించండి."

# ఆర్ జీ-వన్ ఏరియా జిఎం ఆకస్మిక తనిఖీలు

రామగుండం సెప్టెంబర్ 29,నిజం న్యూస్. ఆర్ జీవన్ ఏరియా ఏరియా జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్,జిఎం ఆఫీస్ బిల్డింగ్ లోని అన్ని డిపార్ట్మెంట్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది.డిపార్ట్మెంట్ లలో పనిచేయుచున్న ఉద్యోగులతో స్వయంగా మాట్లాడి,వారి డిపార్ట్మెంట్ లలో నిర్వహిస్తున్న పనులను మరియు ఆఫీస్ రికార్డులను, రూములను,మరియు పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...జీఎం కార్యాలయంలోని ప్రతి డిపార్ట్మెంట్,పరిశుభ్రంగా ఉంచుకోవాలని రికార్డులను సరిగా మెయింటెనెన్స్ చేయాలని,పాత రికార్డులను స్కానింగ్ చేసి,డిజిటలైజేషన్ చేయాలని,ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.అన్ని డిపార్టుమెంటులలో, ఆఫీసు లలో శుభ్రత పాటించాలని సూచించారు.జిఎం కార్యాలయంలోని వెహికల్ పార్కింగ్ కోసం స్థల పరిశీలన చేసి,ఉద్యోగులు వెహికల్ పార్కింగ్ చేయుటకు సౌకర్యంగా ఉండేలా పార్కింగ్ చేయాలని సూచించారు.జీఎం కార్యాలయం పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి,కార్యాలయం చుట్టూ ఉన్నటువంటి చెత్త ,స్క్రాప్ ను తీసివేయాలని ఆదేశించారు.గత వారం రోజులుగా అన్ని గనులలో మరియు డిపార్ట్మెంటులలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపియన్ 4.0 లో భాగంగా.. కార్యాలయమును శు భ్రపరచడం,వాటి సుందరీ కరణ,చెత్తను గుర్తించడం సరైన పద్ధతిలో



రికార్డులను భద్రపరచడం,క్లీనింగ్ చేసి భద్రపరచవలసిన పని స్థలాలను ఆఫీస్ ఫైల్స్ ను గుర్తించడం,వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇదే స్ఫూర్తిగా మన జీఎం కార్యాలయ అన్ని డిపార్టుమెంటులా కార్యాలయాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు.సీఎంతో పాటు పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,ఏజీఎం



సివిల్ క్వాలిటీ నాగేశ్వరరావు, సర్వేధికారి ప్రభాకర్, డీజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్,డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీ భాయ్, ఫారెస్ట్ అధికారి కర్ణ,పర్చేస్ అధికారి శ్రీనివాస్,డి వై ఎస్ సి వరప్రసాద్ సివిల్ ఇంజనీర్ దుర్గ ప్రసాద్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఎడ్ల వెంకన్న మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు..

### - ప్రతి కార్యకర్తను తన గుండెలో చూసుకుంటానని హామీ...

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,29:కురవి మండలంలోని నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కురవి మండల సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న స్వర్గస్థులు అయ్యారు.రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ వారి నివాసం వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించినారు.ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియ పరిచి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని వేళలా వారికీ అండగా వుంటా అని హామీ ఇచ్చినారు.ప్రతి కార్యకర్తను తన గుండెల్లో చూసుకుంటారని భరోసా ఇచ్చి వెళ్లారు.

### ఎడ్ల వెంకన్న భౌతికాయానికి మండలజర్నలిస్టులు ఘననివాళులు...

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని నల్లెల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న శనివారం గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కురవి మండల జర్నలిస్టులు పార్తీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఎడ్ల వెంకన్న ఆయన గ్రామంలో ప్రజలకు అనేక సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు.మృతుని భార్య ఎడ్ల నీలమ్మ, కుమారుడు ఎడ్ల సురేందర్ ని ఓదార్చి ధైర్యం చెప్పారు.పలువురు గ్రామస్తులు ఆయన భౌతికయానికి నివాళులర్పించారు,వెంకన్న మృతితో ఆ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.నివాళులు అర్పించిన వారిలో మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ సహదేవ్ బేతమల్ల,మండల ప్రధాన కార్యదర్శి తేజవత్ ప్రమోద్ నాయక్,ఉపాధ్యక్షుడు గండమల్ల రోశయ్య,యూనియన్ సభ్యులు కొప్పుల శ్రీనివాస్,పెద్దబోయిన శ్రీశైలం,ఉపేందర్, నాగేశ్వరరావు,నవీన్,అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి మల్లయ్య, నాయకులు చిన్నం గణేష్,గాంధీ నాయక్, కోమిరా శ్రీనివాస్,తోట నారాయణ,బండి ఉప్పలయ్య,తేజవత్ మంగీలాల్,కుటుంబ తదితరులు పాల్గొన్నారు..

### ఎడ్ల వెంకన్నకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు...

కురవి మండలంలోని నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కురవి మండల సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న స్వర్గస్థులు అయ్యారు.కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్,మండల నాయకులు వద్దుల మహేందర్ రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘననివాళి




అర్పించినారు.ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియ పరిచి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు చేయాలి

### - వరంగల్ జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 29(నిజం న్యూస్ )ఆదివారం నర్సంపేట లో ఏర్పాటు చేసిన కుమ్మర ప్రజాపతి ల సమావేశంలో వరంగల్ జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని 15 రోజుల్లో తెలుగులోకి అందరికీ అర్థమయ్యే విధంగా అనువదించిన కవయిత్రి మొల్లమాంబ విగ్రహం నర్సంపేట నియోజకవర్గం లో ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పాలడుగుల నాగరాజు ప్రజాపతి, జిల్లా సంఘం లీగల్ అడ్వైజర్ లింగాల మాధవ శంకర్ ప్రజాపతి, నర్సంపేట మండల గౌరవ అధ్యక్షులు రుద్రారపు మల్లయ్య ప్రజాపతి, నర్సంపేట మండల అధ్యక్షులు చెలుపూరు బిక్షపతి ప్రజాపతి, ఖానాపురం మండల అధ్యక్షులు యాకయ్య ప్రజాపతి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు శోభన్ కుమార్ ప్రజాపతి, నల్లబెల్లి మండల అధ్యక్షులు దుంపేటి రవి ప్రజాపతి, దుగ్గొండి మండల అధ్యక్షులు ముప్పారపు ఎర్రయ్య ప్రజాపతి,నెక్కొండ మండల అధ్యక్షులు బొద్దుపల్లి సమ్మయ్య ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.



# పుస్తక సమీక్షపోటీలలో సాత్విక్ కు జాతీయస్థాయి బహుమతి



అశ్వారావుపేట, సెప్టెంబర్ – 29,(నిజం చెపూతాం) ఉరిమళ్ల ఫౌండేషన్,ఖమ్మం వారు జాతీయస్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పుస్తక సమీక్ష పోటీలలో అశ్వారావుపేటకు చెందిన సిద్ధాంతపు సాత్విక్ సాయికుమారాచార్యులు కు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ బహుమతిని ఖమ్మం మంచికంటిభవన్లో ఆదివారం ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉరిమళ్ళ సునంద అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో సాత్విక్ అందుకున్నాడు.విద్యార్ధులకు మొదటిసారిగా పుస్తక సమీక్షలు నిర్వహించినందుకు వీరికి తెలుగు బుక్ ఫ్ రికార్డ్సులో స్థానం లభించింది. ఈకార్యక్రమంలో జాషువా సాహిత్యవేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాస్,సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, భోగోజు ఉపేందర్ అక్షరాలత్రోవ నిర్వాహకులు నామ పురుషోత్తం దాసరోజు శ్రీనివాస్, రాచమల్లు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక సూర్యస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న సాత్విక్ బాల కథకునిగా రాణిస్తూ అనేక బహుమతులను అందుకున్నాడు. మొదటిసారిగా నిర్వహించిన పుస్తక సమీక్ష పోటీలలో కూడా బహుమతి లభించడం పట్ల సూర్యస్కూల్ కరస్పాండెంట్ రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ప్రకటన చేసిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్

సెప్టెంబర్ :29బీ (నిజం చెబుతాం న్యూస్): పాల్వంచబీ 30వ తేదీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కాబట్టి అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పిడుగు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, సెప్టెంబర్ – 29,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం జగ్గారం శివారు బూరుగుగుంపు గ్రామం లో వారం రోజుల క్రితం పిడుగు ప్రమాదంలో గాయపడిన వారికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ అందించిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మడివి సీతమ్మ ,మడివి దుర్గమ్మ ఊకే రత్తమ్మ గారిని పరామర్శించారు, శతాధిక వృద్ధురాలు ఊకే బూదెమ్మ గారిని కలిసి కొద్దిసేపు ముచ్చటించారు అనంతరం అనారోగ్యంతో మరణించిన ఊకే వెంకప్ప గారి భౌతికకాయానికి పూలదండ వేసి నివాళి అర్పించారు బాలరాజు గూడెం పంచాయతీ దెబ్బ గూడెం గ్రామంలో పాయం నాగేంద్ర గారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన ఏడుళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు




పినపాక సెప్టెంబర్ 29(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దసరా పండుగ సందర్భంగా స్వర్ణఆంధ్ర యూత్ ఆధ్వర్యంలో గోపాలరావుపేట గ్రామం లో నిర్వహించు దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టల్ ను ఏడుళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ రాజ్ కుమార్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ వాతావరణం లో విద్యార్థులు ఉద్యోగస్తులు తమ సొంతగ్రామాలకు వచ్చి దసరా బతకమ్మ పండుగ కుటుంబం సభ్యులతో మిత్రులతో ఆనందంగా జరుపుకోటరాని ఎలాంటి సందర్భంగా అందరు ఇష్ట పది క్రికెట్ క్రీడాను నిర్వహించడం వలన ఆనందంగా జరుపుకోవాలని కోరారు మండలం లో ఆరు మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించిన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయు లు భూరా శంకర్ పినపాక ప్రెస్ క్లబ్ ప్రసిడెంట్ బిల్లా నాగేంద్ర బాబు సనప భరత్ సత్యమేవ జయతే క్లబ్ ప్రెసిడెంట్ నిట్టా వెంకటేశ్వర్లు సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొంపల్లి సంతోష్ కొంపల్లి నాగేశ్వరావు గాడిదుల దిలీఫ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేట జోన్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట, సెప్టెంబర్ – 29,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పరిధిలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పరిధిలోని విద్యార్థులకు నిర్వహిస్తున్న దమ్మపేట జోన్ క్రీడలను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం జాతీయ పతాకం ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు.అలాగే క్రీడాకారులని పరిచయ కార్యక్రమం అనంతరం ప్రసంగిస్తూ విద్యార్థులు చదువులతో పాటుగా క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ అంతర్జాతీయ స్థాయి కి ఎదగాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు ఉపాధ్యాయులు తదితరులు

# ఆర్య వైశ్య మహాసభ






ఇల్లందు సెప్టెంబర్ 29 (నిజం న్యూస్ )ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం విజయవంతం జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు సమావేశానికి పాల్గొన్నారుసమావేశంలో నిరుపేద ఆర్యవైశ్యులకు పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందే విధంగా మొదటి ప్రాధాన్యత తెలిపారు సమాజంలో ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగే విధంగా కృషి చేద్దాంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై మూడు నెలలు గడుస్తుందని అందులో భాగంగా జిల్లా అన్ని మండలాలలో పేద ఆర్యవైశ్యులకు మరియు ఇతర వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు అంతేకాకుండా పేద ఆర్యవైశ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా వారికి లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ ఉచితంగా చేయించడం జరిగిందన్నారు జిల్లాలో ఆర్యవైశ్య భవనం నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు పేద ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎప్పుడు కూడా అందుబాటులో ఉంటుందని అన్నారు ప్రతిభగల విద్యార్థులకు ఉన్నత చదువు కొరకు మహాసభ ఆధ్వర్యంలో స్కాలర్షిప్పులు ఇస్తామన్నారు భవిష్యత్తులో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు ఎవరైనా రాజకీయాలకి వస్తే వారికి అండగా నిలుస్తామన్నారు. ఆర్యవైశ్య యువత చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ సమాజంలో మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ కోశాధికారి తాత శ్రీనివాస్ ఇల్లందు మండల పట్టణ యువజన మహిళ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అర్వపల్లి రాధాకృష్ణ నరేంద్రుల అను పుల్లూరు జ్యోతి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర కండె రమేష్ తల్లాడ సాయి బసవయ్య గోరంట్ల విజయ్ యెలుగూరి మధుబాబు సైఫా రాజశేఖర్ గందె సురేష్ ఓరుగంటి పవన్ మెద రాకేష్ గౌరిశెట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు

# అశ్వరావుపేటలో ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్టు కార్మికుల కమిటీ ఎన్నిక

## - షేక్ యాకుబ్ షావలి జిల్లా కార్యదర్శిగోకినపల్లి ప్రభాకర్ రావు పాల్వంచ డివిజన్ కార్యదర్శి



అశ్వారావుపేట, సెప్టెంబర్ –29,(నిజం చెపూతాం) అశ్వారావుపేట, ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమావేశం ఈరోజు జరిగింది. ఈ సమావేశంలో, ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్, యాకుబ్ షావలి సి పీ ఐ ఎం ఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ రావు పాల్గొని మాట్లాడుతూఅశ్వారావుపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేషంట్లకొరకు హాస్పటల్ని పరిశుభ్రంగా ఉంచుతూ,కట్లు కడుతూ పనులు చేస్తున్న కార్మికుల కుటుంబాలు చిన్న జీతంతో అవి కూడా నెల నెల రాణి దౌర్భాగ్య పరిస్థితి, వచ్చిన ఈ చిన్నజీతాలలో పిఎఫ్, లెక్కలు లేకపోవడం ఈ ఎస్ ఐ కార్డులు లేకుండానే జీతం కట్ కావడంతో అయ్యో మయ్యో పరిస్థితులలో ఐఎఫ్టియు ప్రతినిధి బృందం ప్రతి ప్రభుత్వ హాస్పిటలను సందర్శించి వారి బాధల్ని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయారని అన్నారు.కాంట్రాక్ట్ సిపర్స్ సెక్యూరిటీ గార్డ్స్ పేషంట్ కేర్, ఎంఎన్ఓస్ 4,నెలల జీతాలు పెండింగ్లో ఉండటం వలన, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితీష్ పాటిల్ గారికి జిల్లా ఆసుపత్రుల ప్రధాన పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవిబాబు గారికి కార్మికుల కుటుంబాల ఆకలి బాధలను వివరిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపాలని వినతి పత్రాలు అందించారు. ఈ విషయాలపై స్పందించిన అధికారులు ఐదు నెలల జీతాలు విడుదల చేయడం సంతోషకరమని ఐ ఎఫ్ టి యు కృషి కార్మికులు మరువరానిదని గుర్తు చేశారు. రెండు నెలలు జీతాలు పడ్డాయని, పిఎఫ్ నెల రోజులలో పరిష్కారం చేస్తారని కాంట్రాక్టర్ యూనియన్ కి, అధికారులకు హామీ ఇచ్చారని అన్నారు.అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏడుగురు ఆఫీస్ బేరర్స్ ను, 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్,రహిమద్, ఉపాధ్యక్షులుగా, ఊకే నాగమణి, ఉపాధ్యక్షులుగా ముజాయుద్దీన్, కార్యదర్శిగా, తగరం శోభారాణిసహకార దర్శి, ఎస్ వెంకటేశ్వరరావు ఆర్గనైజేషన్ సెక్రటరీ, వెంకటకృష్ణ, కోశాధికారి, నార్లపాటి సుజాత,లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకన్న, బుచ్చిరాజు, మాజీ సర్పంచులు, కే గోవిందు, గొంది లక్ష్మణరావు పాల్గొన్నారు గోకినపల్లి ప్రభాకర్ రావు కార్యదర్శి సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కమిటీ, అశ్వారావుపేట

# ఈడి దాడులు బి జె పి ఆడుతున్న రాజకీయ కుట్ర పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కడిగిన ఆణిముత్యం పొంగులేటి వీరాభిమాని ఉడుముల రవీందర్ రెడ్డి



పినపాక సెప్టెంబర్ 29(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక పొంగులేటి నివాసలలో ఈడి దాడులు బి జె పి ఆడుతున్న కుట్ర కాంగ్రెస్ పొంగులేటి వీరాభిమాని ఉడుముల రవీందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఆయన పినపాక మండల ఈ బయ్యారం లో మాట్లాడుతూ ఈడి దాడులు బి జె పి కుట్ర అని ప్రభుత్వం లో ఉన్న పెద్దల పై దాడులు బి జె పి భయప్రట్టాలని సూస్తుందని రాజకీయ వ్యతిరేక శక్తులపై నిరంతరం దాడులు చేయడమే బి జె పి లక్ష్యం పెట్టుకొని ప్రభుత్వం లో ఉన్న నాయకులు ను భయపెట్టి మానసికంగా దెబ్బ కొట్టాలని బి జె పి సూస్తుంది అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు దీనికి బి జె పి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఘాటువ్యాఖ్యలు చేశారు ప్రభుత్వం లో ప్రజా బలం తోమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలంగా పనిచేస్తూ ప్రజా కార్యక్రమం లు ప్రజలకు బలంగా తీసుకొని వెళుతున్నారని కారణం తో ఈడి దాడులు చేయిస్తుండన్నారు ఈ దాడిని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు బి జె పి రాజకీయంగా ఎదుర్కోవాలే గాని ఆర్థికంగా దెబ్బ తీసే కార్యక్రమం మానుకోవాలని ప్రతిపక్షం నేతల నైతిక ధైర్యాన్ని దెబ్బ తీసే కుట్రలని మోడీ అమితాషా ఆదాని అంబానిలు మానుకోవాలని చూసించారు

# అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీలో సీనియర్స్, జూనియర్స్, మధ్య పెత్తనం గొడవలు

- ఎమ్మెల్యేను సైతం లెక్కచేయని కార్యకర్తలు
- అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీలో అల్లకల్లోలం
- నువ్వెంత అంటే నువ్వెంత అనుకుంటున్న కార్యకర్తలు
- పోలీసుల రాకతో సద్దుమణిగిన రభస



అశ్వారావుపేట, సెప్టెంబర్ –29,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లో ఈరోజు జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో గందరగోళం నెలకొంది.నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మీటింగ్ కి హాజరైన అనంతరం మాటల తూటలతో రెచ్చిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు. మాకు న్యాయం జరగట్లేదు అంటే మాకు న్యాయం జరగట్లేదని కార్యకర్తల సమావేశం మొత్తం రసాభాసగా మారింది . ఒక్కొక్క కార్యకర్తని ఒక్కోరకంగా చూస్తున్నారని ఒక్కసారిగా కార్యకర్తలు అందరూ మండిపడ్డారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కూడా వారిని అదుపులోకి తీసుకురాలేకపోయారు. చివరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి కార్యకర్తలను శాంతపరిచారు

# పినపాక మండలం లో ఎరువుల అమ్మకాలలో ఇష్టారాజ్యం

- సిండికేట్ గా మారి ఎక్కువ ధరకు ఫెటలైజర్స్ అమ్ముతున్నా పట్టించుకోని అధికారులు
- రేట్ల పట్టికను షాప్ ముందు చూసిక ఏర్పాటు చేయని ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యం
- లైసెన్స్ ఒకరి పేరు షాప్ మరొకరి పేరు తో పలు ఫర్టిలైజర్ షాప్ లులి



పినపాక సెప్టెంబర్ 29(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం లో మండల పరిధిలో యజమానులు నిబంధనలకు విరుద్ధంగా సిండికేట్ గా మారి అధిక ధరలకు అమ్ముతు ఎక్కువశాతం చదువుకొని గిరిజన రైతు ల నిస్వార్థంగా భూమిని మమ్ముకొని చమటలు దారపోసి పంటలు పండించిన రైతు ల నడ్డి విరుస్తున్నారు ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు కోట్లకు కోట్లు దండుకొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న సంద్రం గా పినపాక మండలం లో షాప్ లు నడుస్తున్నాయి కానీ నిజానికి లైసెన్స్ ఒకరి పేరు మీద వ్యాపారం చేసేది మరొకరు ఎటువంటి అర్హత అవగాహన అనుభవం లేకున్నా రైతులకు చీడపురుగు నివారణ మందు ఇవ్వవలసిన ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రైతులనుఆయమాటలు చెప్పి అధిక లాబాలకోసం ఆశపడి షాప్ లో ఉన్న మందులను రైతులకు కట్టపెట్టి రైతులని మోసం సేస్తున్నారని రైతులు ధ్వజమెత్తరు

# నిరుపేద ఆటో డ్రైవర్ ను ఆదుకోండి

## - కుటుంబ సభ్యుల వేడుకోలు...



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (నిజంన్యూస్ ):–పెద్దపల్లి పట్టణం చింతలవాడకు చెందిన ఆటో డ్రైవర్ మొహమ్మద్ ఖాజా మోహియోద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడని అతని ఆరోగ్య కర్చులకు దాదాపు 5 లక్షల వరకు ఖర్చవుతుందని, తమ దగ్గర అంత డబ్బు పెట్టే స్తోమత లేదని అతని భార్య ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త ఆటో నడుపుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించేవాడని, నడుము కింద భాగంలో హిప్ రిప్లై స్మెంట్ చేయాలని, అప్పుడే అతను నడవగలుగుతాడని డాక్టర్లు వెల్లడించారని, అతని ఆపరేషన్ ఖర్చులకు దాదాపు 5 లక్షల వరకు ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా ఉంటే తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఫోన్ పే, గూగుల్ పే ఫోన్ నెంబర్ 9866569257కు దాతలు సహాయం చేయాలని వేడుకున్నారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే...

## - రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (నిజం న్యూస్ ):– పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎలిగేడు మండలంలోని, దూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 108 వ సర్వ సభ్య సమావేశం చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆదివారం రోజున ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సొసైటీ సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దూళికట్ట మూల చెరువు మత్తడిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించినారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులకు సహకార సంఘాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని నిరంతరం సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని అన్నారు గత ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద పుట్టి ప్రతి మాట అబద్ధాలు చెబుతూ రైతులను నిలువు దోపిడి చేసిందని ఏద్దేవ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ వర్షాకాలం పంటకు సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు.. రైతుల సంక్షేమం కోసం బాగు కోరేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని బదనాం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండోచైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,జూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు గండు సంజీవ్ మరియు దూళికట్ట ప్రాథమిక సంఘం డైరెక్టర్లు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.